Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/


# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
3-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 21

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## కులోన్మాదానికి మహిళా కానిస్టేబుల్ బలి



కులాంతర వివాహం చేసుకుందని అక్కపై తమ్ముడి కక్ష

స్కూటీపై వెళ్తుండగా కారుతో ఢీ.. ఆపై కొడవలితో దాడి

మెడ నరికి దారుణ హత్య.. వివాహమైన 22 రోజులకే ఘోరం

రూ. కోట్ల విలువైన భూమి తగాదాలూ కారణమేనా?

2లో

## వాజేడు ఎస్సై ఆత్మహత్య



రిసార్టులో రివాల్వర్‌తో కాల్చుకుని బలవన్మరణం

2020లో పోలీసు ఉద్యోగానికి ఎంపికైన హరీశ్

ఆర్నెల్లుగా వాజేడులో విధులు

ఆత్మహత్య సమయంలో ఆయనతో ఓ యువతి

వీరి మధ్య ప్రేమ.. పెళ్లి కోసం ఒత్తిడి అంటూ కథనాలు

వ్యక్తిగత కారణాలతోనే ఎస్సై బలవన్మరణం: ఎస్పీ

2లో



## మావోయిస్టుల మృతదేహాలను భద్రపర్చండి

నేటి వరకు ఏటూరునాగారంలోనే ఉంచండి

ఫోరెన్సిక్ నిపుణులతోనే పోస్టుమార్టం చేయించారా

శవ పరీక్షలో పాల్గొన్న వారి వివరాలివ్వండి

2లో



## తమిళనాట ఆగని విధ్వంసం

తమిళనాట కొనసాగుతున్న తుఫాను బీభత్సం!

కృష్ణగిరి జిల్లాలో 50 సెం.మీ. వర్షం

చెరువు కట్టలు తెగి కొట్టుకుపోయిన వాహనాలు

ధర్మపురి, సేలం, నామక్కల్ జిల్లాల్లోనూ భారీ వర్షాలు

తిరువణ్ణామలైలో విరిగిపడిన కొండచరియలు

శిథిలాల నుంచి ఆరు మృతదేహాల వెలికితీత

మరొకరి కోసం కొనసాగుతున్న గాలింపు

మిగతా 2లో

## అమరావతి 2.0 పనులు పరుగు

అభివృద్ధి పనులకు 11 వేల కోట్లు

కీలక ప్రాజెక్టులకు ఆర్థిక కేటాయింపులు

ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబు

సీఎం అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం

ట్రంక్ ఇన్‌ఫ్రా, వరదనీటి యాజమాన్యం,

నెలాఖరు నాటికి టెండర్లు : నారాయణ



# పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ



సిద్దిపేట జిల్లాలో కోకాకోలా ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

వ్యాపార వృద్ధికి అనుకూల చర్యలు చేపడుతున్నామని వెల్లడి

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, కొండా సురేఖ

తెలంగాణ రాష్ట్రం ప్రపంచ పారిశ్రామిక పెట్టుబడులకు స్వర్గధామంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. వ్యాపార వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.



## పెళ్లి పీటలెక్కనున్న సింధు

ఈనెల 22న ఉదయ్‌పూర్‌లో వివాహం

24న హైదరాబాద్‌లో రిసెప్షన్

మిగతా 2లో



## తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై స్పెషల్ ఫోకస్

విభజన అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాలు దూకుడు పెంచాయి.



## ప్రతిష్టంభనకు తెర!

### స్పీకర్ చొరవ, విపక్షాలతో చర్చలు

**రాజ్యాంగంపై ఉభయసభల్లో చర్చకు ఇరుపక్షాల అంగీకారం**

**లోక్‌సభలో 13, 14న చర్చ రాజ్యసభలో 16, 17 తేదీల్లో**

**నేటినుంచి సజావుగా పార్లమెంటు**

న్యూఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా చొరవ ఫలించింది. పార్లమెంటు శీతాకాల సమావేశాలపై వారం రోజులుగా నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. రాజ్యాంగ దిన వజ్రోత్సవాల సందర్భంగా ఉభయ సభల్లోనూ రాజ్యాంగంపై చర్చ చేపట్టేందుకు ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు మధ్య అంగీకారం కుదిరింది. ఆ మేరకు డిసెంబర్ 13, 14 తేదీల్లో లోక్‌సభలో, 16, 17ల్లో రాజ్యసభలో (మిగతా 2వ పేజీలో)

# చేవెళ్ల ద్ద ఘోరరోడ్డు ప్రమాదం

## అదుపుతప్పి దూసుకెళ్లిన లారీ

## ముగ్గురు చిరు వ్యాపారులు దుర్మరణం

**వికారాబాద్, (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చేవెళ్ల మండలం ఆలూరు స్టేజి వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ముగ్గురు దుర్మరణం చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. లారీ బీభత్సంతో ఈ ప్రాంతం భీతావహంగా మారంది. హైదరాబాద్ –బీజాపుర్ రహదారి పక్కన దాదాపు 50 మంది కూరగాయలు విక్రయిస్తుండగా.. వారిపైకి లారీ దూసుకెళ్లడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. దూసుకొస్తున్న లారీని చూసి అక్కడి జనమంతా భయంతో పరుగులు తీశారు. వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ చెట్టును ఢీకొట్టి ఆగింది. లారీ డ్రైవర్ మాత్రం క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. హైదరాబాద్ నుంచి వేగంగా వస్తున్న ఈ లారీ ఢీకొట్టడంతో చెట్టు నేలకూలింది.

మిగతా 2లో





## బహిరంగ చర్చకు రండి.. చార్జిషీట్ సంగతి తేలుస్తాం

మీ పదేళ్ల పాలన.. మా ఏడాది పాలనపై చర్చించేందుకు వస్తారా?

**బీఆర్ఎస్, బీజేపీలు కవల పిల్లలని మరోమారు రుజువైంది: టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ ఫైర్**

హైదరాబాద్: కాంగ్రెస్ ఏడాది పాలనపై చార్జిషీట్ అంటూ బీజేపీ చేస్తున్న హడావుడి చూస్తుంటే గురివింద సామెత గుర్తుకు వస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేశ్‌కుమార్‌గౌడ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన, కేంద్రంలో బీజేపీ పదేళ్ల పాలనపై ఆ పార్టీ నేతలు తమతో

## కులోన్మాదానికి మహిళా కానిస్టేబుల్ బలి

ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్, డిసెంబరు 2 : అక్క కులాంతర వివాహం చేసుకోవడాన్ని తమ్ముడు జీర్ణించుకోలేకపోయాడు. ఆమె పెళ్లాడిన వ్యక్తి తమ ఊరివాడే కావడంతో తలెత్తుకోలేకపోతున్నానని కక్ష పెంచుకున్నాడు. ఈ ఆగ్రహంతో ఉన్మాద స్థితికి చేరుకొని, పథకం ప్రకారం దారికాచి మరీ తోబుట్టువును వేటకొడవలితో నిర్దాక్షిణ్యంగా నరికి చంపాడు. ఈ కులోన్మాద హత్య రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పరి?ధిలోని రాయపోల్‌లో జరిగింది. ఈ హత్యకు భూ తగాదాలు కూడా కారణం అని స్థానికులు చెబుతున్నారు. హతురాలి పేరు కొంగర నాగమణి (28). ఆమె పోలీస్ కానిస్టేబుల్. తాను ఇష్టపడిన వ్యక్తిని పెళ్లాడిన 22 రోజులకే ఆమె దారుణహత్యకు గురవడం మరీ విషాదం! హత్యకు ఒడిగట్టింది ఆమె సోదరుడు. అక్కా తమ్ముళ్లది రాయ్‌పోల్ గ్రామం. తల్లిదండ్రులు పద్మ%-%రమేశ్. ఈ దంపతులకు నాగమణి, పరమేశ్‌తో పాటు మరో కూతురు కూడా ఉంది.. 12 ఏళ్ల క్రితం తల్లిదండ్రులు పద్మ%-%రమేశ్ చనిపోయారు. రెండో సంతానమైన నాగమణికి 8 ఏళ్ల క్రితం ఇబ్రహీంపట్నం మండలం పటేల్‌గూడకు చెందిన వ్యక్తితో పెద్దలు వివాహం జరిపించారు. అప్పటికే తమ గ్రామానికే చెందిన, వేరే కులానికి చెందిన డ్రైవర్ బండారి శ్రీకాంత్‌తో నాగమణి ప్రేమలో ఉంది. 2020లో నాగమణి పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైంది. హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తోంది. మూడేళ్ల క్రితం నాగమణి తన భర్తతో విడాకులు తీసుకుంది. అప్పటి నుంచి శ్రీకాంత్‌తో సహజీవనం చేస్తోంది. కొన్నాళ్లుగా నాగమణి%-%శ్రీకాంత్ వనస్థలిపురంలో ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. గతనెల 10న నాగమణి%-%శ్రీకాంత్ యాదగిరిగుట్టలో పెళ్లి చేసుకున్నారు. వేరే కులం యువకుడిని అక్క పెళ్లి చేసుకోవడంపై పరమేశ్ అగ్రహంతో రగిలిపోయాడు. రెండెకరాలు అమ్మి ఘనంగా పెళ్లి చేస్తే బావతో విడాకులు తీసుకోవడం... ఆపై వేరే కులానికి చెందిన వ్యక్తితో సహజీవనం చేయడం, అతడిని పెళ్లి చేసుకొని, ఆ ఫొటోలను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టడంతో తెలిసిన వాళ్ల మధ్య తలెత్తుకోలేకపోతున్నానని అక్కపై కోపం పెంచుకున్నాడు. ఇక శనివారం శ్రీశైలం వెళ్లి దైవదర్శనం చేసుకున్న నాగమణి%-%శ్రీకాంత్ దంపతులు ఆదివారం సెలవు కావడంతో రాయ్‌పోల్‌కు వచ్చారు. ఆ రోజు అత్తగారి ఇంట్లోనే ఆమె బస చేసింది. సోమవారం ఉదయం 8:30కు నాగమణి విధుల కోసం ఇంటి నుంచి స్కూటీపై హయత్‌నగర్‌వైపు బయలుదేరింది. పథకం ప్రకారం ఆమె కారులో పరమేశ్ అనుసరించాడు.

## చేవెళ్ల ద్ద ఘోరరోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)



ఈ ఘటనతో హైదరాబాద్–బీజాపుర్ రహదారిపై భీతావహ వాతావరణం నెలకొంది. లారీ సృష్టించిన బీభత్సంలో మృతులను రాములు (ఆలూరు), ప్రేమ్ (ఆలూరు), సుజాత (ఖానాపూర్)గా గుర్తించారు. ఈ ఘటనలో మరికొందరికి గాయాలైనట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దాదాపు వంద మీటర్ల దూరం నుంచే లారీ అదుపు తప్పిన విషయాన్ని గమనించిన కూరగాయల వ్యాపారులు పరుగులు పెట్టారు. రంగంలోకి దిగిన పోలీసులు కూలిన చెట్టును జేసీబీతో పక్కకు తొలగించారు. ఘటనా స్థలానికి కి.మీల దూరంలో ఆదివారం కూడా రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, కారు ఢీకొని బీడీఎల్ ఉద్యోగి దంపతులు దుర్మరణం చెందారు. వరుస ప్రమాదాలతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డును విస్తరించాలని ఏళ్ల తరబడి కోరుతున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అమరావతి 2.0 పనులు పరుగు

విజయవాడ: రాజధాని పనుల్లో కూటమి ప్రభుత్వం మరింత వేగం పెంచింది. అమరావతిలో రూ.11 వేల కోట్ల భారీ వ్యయంతో నిర్మాణ పనులను చేపట్టేందుకు పచ్చజెండా ఊపింది. ఈ మేరకు కీలకమైన ఆర్థిక కేటాయింపులపై నిర్ణయాలు తీసుకుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో గత ఐదేళ్లూ అమరావతి విధ్వంసానికి గురైంది. దానిని తిరిగి ట్రాక్ మీదకు తెచ్చేందుకు ఆరు నెలలుగా చంద్రబాబు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తాజాగా నిర్ణయం తీసుకుంది. సోమవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు ఆధ్వర్యంలో 41 వ అథారిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం వివరాలను మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ మీడియాకు తెలిపారు. కొంతమేర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో, ప్రపంచబ్యాంకు, ఏడీబీ నిధులతో మిగిలిన పనులు చేపట్టేలా ఈ సమావేశంలో ఆర్థిక కేటాయింపులు జరిపారు. ఆర్థిక కేటాయింపులు ఇలా... రాజధానిలో గత ఐదేళ్లూ నిలిచిపోయిన గజిటెడ్ ఆఫీసర్స్ టైప్ - 1, టైప్ - 2, క్లాస్ - 4 ఉద్యోగుల అపార్ట్‌మెంట్స్ నిర్మాణ పనులను పూర్తి చేయటానికి రూ. 594.54 కోట్లను ఖర్చు చేసేందుకు సీఆర్‌డీఏ అథారిటీ సమ్మతి తెలిపింది. అక్కడ తాగునీటి సదుపాయం, రోడ్లు, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, బిల్డింగ్ సెక్యూరిటీ, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, ల్యాండ్ స్కేపింగ్ వంటి పనులను రూ.226.26 కోట్లతో చేపట్టేందుకు నిర్ణయించింది.

## తమిళనాట ఆగని విధ్వంసం

చెన్నై: ఫెంగల్ తుఫాను తీరం దాటిన తర్వాత కూడా తమిళనాడును అతలాకుతలం చేస్తోంది. కృష్ణగిరి జిల్లా ఊత్తాంగరై ప్రాంతంలో ఆదివారం 50 సెం.మీ.ల వర్షం కురిసింది. దీంతో ఎక్కూరు అమ్మన్ చెరువు కట్టలు తెగి దిగువకు వరద పోటెత్తి, రహదారి పక్కన నిలిపిన వ్యాన్లు, కార్లు కొట్టుకుపోయాయి. ధర్మపురి, సేలం, నామక్కల్ జిల్లాల్లోనూ భారీగా వర్షాలు కురిశాయి. ధర్మపురి జిల్లా అన్నై సత్యానగర్, ఆవిన్ నగర్, నంది నగర్ ప్రాంతాల్లో నివాసాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. విల్లుపురం జిల్లాలో తెన్‌పెన్నై, కోరైయారు వాగులు ఉధృతంగా ప్రవహించి నాలుగు గ్రామాలను దీవులుగా మార్చాయి. వరద బాధిత జిల్లాల్లో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పర్యటించారు. బాధితులకు ఆహారపానీయాలు, దుప్పట్లు, వస్త్రాలు తదితరాలను అదజేశారు. మరోవైపు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి క్రమంగా కోలుకుంటోంది. సోమవారం సాయంత్రానికి కొన్ని ప్రాంతాల్లో వరదనీరు తగ్గుముఖం పట్టింది. తమిళనాడులోని సుప్రసిద్ధ శైవక్షేత్రం తిరువణ్ణామలైలో కొండచరియలు విరిగి పడడంతో దంపతులు సహా ఏడుగురు శిథిలాల కింద చిక్కుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం తిరువణ్ణామలైలో కుండపోతగా వర్షం కురిసింది. సాయంత్రం 4.30 గంటలకు కార్తీక దీపోత్సవం సందర్భంగా అరుణాచలంపై 2,668 అడుగుల ఎత్తున మహాదీపాన్ని వెలిగించే శిఖర భాగం నుంచి హఠాత్తుగా బండరాళ్లు, మట్టిపెళ్లలు విరిగిపడ్డాయి. ఓ ఇంటిపై పెద్ద బండలు, మట్టిపెళ్లలు భారీగా పడ్డాయి. ఆ ఇంట్లో చిక్కుకుపోయిన రాజ్‌కుమార్(32), ఆయన భార్య మీనా(26), పిల్లలు గౌతమ్(9), ఇనియా(7), బంధువుల పిల్లలు మహా(12), వినోదిని(14), రమ్య(12) కోసం అధికారులు గాలింపు చేపట్టి ఆరు మృతదేహాలను వెలికితీశారు. మరొక చిన్నారి కోసం గాలింపు కొనసాగుతోంది.

## తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై స్పెషల్ ఫోకస్

అమరావతి: విభజన అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల సీఎస్‌ల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల విభజన అంశాలపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు శాంతికుమారి, నీరబ్ కుమార్ ప్రసాద్ మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో ఇవాళ(సోమవారం) సమావేశం అయ్యారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలపై ఏపీలో తొలిసారిగా సీఎస్‌లు భేటీ అయ్యారు. అధికారుల కమిటీ సమావేశానికి ప్రాధాన్యం సంతరించకుంది. ఏపీ - తెలంగాణా సీఎస్‌ల నేతృత్వంలో అధికారుల కమిటీ సమావేశం జరిగింది. విభజన చట్టంలోని 9.10 షెడ్యూలు సంస్థల ఆస్తుల పంపకాలపై సీఎస్‌ల కమిటీ చర్చించారు. విద్యుత్ బకాయిలు, ఉద్యోగుల పరస్పర మార్పిడి, వృత్తి పన్ను పంపకంపై అధికారుల కమిటీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రూ. 861కోట్ల లేబర్ సెస్‌ను ఏపీ, తెలంగాణ మధ్య విభజనకు నిర్ణయించారు. ఏపీకి అదనంగా చెల్లించిన ఎక్సైజ్ టాక్స్ రూ.81 కోట్లు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు. డ్రగ్ ట్రాఫికింగ్ నిరోధం కోసం జాయింట్ కమిటీ ఇరురాష్ట్రాల పోలీసు, ఎక్సైజ్ శాఖలతో ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. రెండు, మూడు అంశాల్లో ఇరు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అగ్రిమెంటుకు నిర్ణయించారు. మిగిలిన అంశాలపై మరోసారి సమావేశమై నిర్ణయం తీసుకోవాలని భావించారు.

# పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సిద్దిపేట: తెలంగాణ రాష్ట్రం ప్రపంచ పారిశ్రామిక పెట్టుబడులకు స్వర్గధామంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. వ్యాపార వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం బండ తిమ్మాపూర్‌లో హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సీసీబీ) అత్యాధునిక గ్రీన్ ఫీల్డ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ సోమవారం ప్రారంభించారు. పరిశ్రమలో కలియతిరిగి పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. పరిశ్రమ ద్వారా వచ్చే ఉద్యోగాలతోపాటు పరోక్ష ఉపాధితో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

**పారిశ్రామిక వృద్ధి దిశగా చర్యలు**

హెచ్‌సీసీబీ పెట్టుబడులు ఈ ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధి, పర్యావరణ పరిరక్షణ కలిసి సాగుతాయనే దానికి ఉదాహరణ అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధి కల్పన ద్వారా రాష్ట్రంలో అన్ని వర్గాల సమ్మిళిత వృద్ధికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. పర్యావరణ అనుకూల పారిశ్రామిక వృద్ధికి ఈ గ్రీన్ ఫీల్డ్ ఫ్యాక్టరీ ఉదాహరణ అని చెప్పారు. కగా.. హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ సీఈవో జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని నీటి పైప్‌లైన్‌ను త్వరగా పూర్తి చేసిందని, తెలంగాణ పట్ల తమ నిబద్ధతను చాటుకుంటామని చెప్పారు. హెచ్‌సీసీబీ తెలంగాణలో రూ.3,798 కోట్ల పెట్టుబడితో వెయ్యి మందికిపైగా ఉపాధి అవకాశాలను కల్పించిందని పేర్కొన్నారు.

**కోకాకోలా ఫ్యాక్టరీ ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

సిద్దిపేట(తెలంగాణ)లోని బండ తిమ్మాపూర్‌లో 'హిందూస్థాన్ కోకాకోలా బెవరేజెస్' (%ఎజజదీ%) గ్రీన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖతో పాటు.. హెచ్‌సీసీబీ సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ మొదలైనవారు



పాల్గొన్నారు. 49 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి మొత్తం రూ.2,091 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఇందులో రూ.1,409 కోట్లు ఇప్పటికే ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఇది పూర్తయిన తరువాత 410 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇప్పటికే సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూడా ఓ హెచ్‌సీసీబీ కర్మాగారం ఉంది. మొత్తం మీద రాష్ట్రంలో హెచ్‌సీసీబీ తన ఉనికిని వేగంగా విస్తరిస్తోంది. హెచ్‌సీసీబీ ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యాపార వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ప్రపంచ పారిశ్రామిక పెట్టుబడులకు తెలంగాణ కేంద్రంగా నిలుస్తోందనటానికి హెచ్‌సీసీబీ పెట్టుబడులు ఓ ఉదాహరణ. హెచ్‌సీసీబీని మేము అభినందిస్తున్నాము. తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి ఈ సంస్థ దోహదపడమే కాకుండా ఉద్యోగాలను కూడా సృష్టిస్తుందని అన్నారు. హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ సీఈఓ జువాన్ పాబ్లో రోడ్రిగ్జ్ పెట్టుబడుల గురించి మాట్లాడుతూ.. కంపెనీ వృద్ధి చెందే ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు.

# పెళ్లి పీటలెక్కనున్న సింధు

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: భారత బ్యాడ్మింటన్ మహారాణి పూసర్ల వెంకట (పీవీ) సింధు త్వరలో పారాణితో ముస్తాబుకానుంది. ఆమె పెళ్లి బాజాకు మూహూర్తం కూడా ఖరారైంది. ఈ నెల 22న ఉదయ్‌పూర్ (రాజస్తాన్)లో అంగరంగ వైభవంగా వివాహ మహోత్సవం జరగనుంది. రెండేళ్ల తర్వాత సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ ట్రోఫీతో సుదీర్ఘ నిరీక్షణకు తెరదించిన ఆమె నవ వధువుగా పెళ్లి పీటలెక్కబోతోంది. హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్తసాయితో ఏడడుగులు నడిచేందుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వరుడు వెంకట దత్తసాయి 'పొసిడెక్స్ టెక్నాలజీస్' సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇది పెద్దలు కుదిర్చిన వివాహం. వధూవరుల కుటుంబాలకు ఇదివరకే పరిచయముంది. తాజా పరిణయంతో ఇరు కుటుంబాలు బంధువులు కానున్నారు. పెళ్లి వార్తను సింధు తండ్రి పీవీ రమణ ధ్రువీకరించారు. 'ఇరు కుటుంబాలు కలసి నెల క్రితమే పెళ్లి ముహూర్తాన్ని ఖాయం చేశాం. వచ్చే జనవరి నుంచి సింధుకు బిజీ షెడ్యూల్ ఉండటంతో అందుబాటులో ఉన్న ఈ నెలలోనే వివాహం జరిపించాలని నిర్ణయించుకున్నాం. పెళ్లి వేడుకను ఉదయ్‌పూర్‌లో నిర్వహిస్తాం. ఈనెల 24న హైదరాబాద్‌లో రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తాం. పెళ్లికి ముందు జరిగే కార్యక్రమాలు ఈ నెల 20 నుంచి జరుగుతాయి' అని రమణ వెల్లడించారు. భారత బ్యాడ్మింటన్‌లో తారాస్థాయి చేరుకున్న సింధు ఖాతాలో ఐదు ప్రపంచ చాంపియన్‌ప్ పతకాలు, రెండు వరుస ఒలింపిక్స్ పతకాలు ఉన్నాయి. సింధు 2016 రియో ఒలింపిక్స్‌లో రజతం... 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించింది. 2019 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచిన సింధు... 2017, 2018లలో రజతం, 2013, 2014లలో కాంస్య పతకాలు సొంతం చేసుకుంది. కామన్వెల్త్ క్రీడల్లో మరో ఐదు పతకాలు గెలుచుకుంది.

## బహిరంగ చర్చకు రండి.. చార్జిషీట్ సంగతి తేలుస్తాం

(మొదటి పేజీ తరువాయి)



ఏడాది కాలంలో తెలంగాణలో అమలవుతోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై తాము చర్చకు రెడీగా ఉన్నామని చెప్పారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని, నల్లధనం తెచ్చి ప్రతి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామని, వంద రోజుల్లో అన్ని ధరలు తగ్గిస్తామని, డాలర్‌కు పోటీగా రూపాయి విలువ పెంచుతామని, నిత్యావసరాల ధరలు తగ్గి స్తామని, రూ.50కే లీటర్ పెట్రోల్ ఇస్తామని చెప్పిన బీజేపీ మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అప్ర జాస్వామికంగా వ్యవహరించి ప్రభుత్వాలను కూల్చా రని, దేశ వ్యా ప్తంగా వివిధ పార్టీలకు చెందిన 411 మంది ఎమ్మెల్యేలను చేర్చు కున్న బీజేపీ నేతలు తమకు సుద్దులు చెబుతారా అని ప్రశ్నించారు. 45 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా దేశంలో నిరుద్యోగ తీవ్రత ఉందని గుర్తు చేశారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో బీజేపీ ఇచ్చిన మేని ఫెస్టోను తీసుకొని ఆ పార్టీ నేతలు వస్తే, తమ 2023 ఎన్నికల మేని ఫెస్టోను తీసుకొని తాము వస్తామని, ఏడాదిలో ఏం చేశామో తాము చెబుతామని, పదేళ్లలో ఏం చేశారో బీజేపీ నేతలు చెప్పాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటేనని మరోమారు రుజు వైందని, సమయం వచ్చినప్పుడల్లా ఆ పార్టీలు ఏ టీం, బీ టీంలా వ్యవహరి స్తాయని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో మ్యాచ్‌ఫిక్సింగ్ చేసుకున్నందుకే తెలంగాణలో బీజేపీ అడుగంటిపోతోందని, ఇప్పుడు చార్జిషీట్ అంటూ కొత్త డ్రామాకు తెరలేపారని ఎద్దేవా చేశారు. ఆ రెండు పార్టీలు కవల పిల్లల్లాంటివని ఈ చార్జిషీట్‌తో రుజువైందన్నారు. ఏడాదిగా తాము చేస్తున్న కార్యక్ర మాలేవీ బీజేపీ నేతలకు కనపడడం లేదా అని మహేశ్‌గౌడ్ ప్రశ్నించారు.

## ప్రతిష్టంభనకు తెర!

చర్చ జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు ప్రకటించారు. సోమవారం అన్ని పార్టీల పార్లమెంటరీ పక్ష నేతలతో స్పీకర్ భేటీ అనంతరం ఆయన మీడియాకు ఈ మేరకు తెలిపారు. మంగళవారం నుంచి ఉభయ సభల సమావేశాలూ సజావుగా జరిగేలా సహకరించేందుకు అన్ని పక్షాలూ అంగీకరించాయన్నారు. దీన్ని భేటీలో పాల్గొన్న విపక్షాల నేతలు కూడా ధ్రువీకరించారు. విపక్షాలు చర్చకు పట్టుబడుతున్న సంభాల్



హింస, మణిపూర్ కల్లోలం తదితరాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించగా నిబంధనలకు లోబడి ఏ అంశా న్నైనా సభల్లో లేవనెత్తవచ్చని రిజిజు బదులిచ్చారు. అదా నీ, మణిపూర్ కల్లోలం తదితర అంశాలపై చర్చకు విప˘క్షాలు పట్టుబడుతుండటంతో నవంబర్ 25న పార్లమెంటు శీతాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచీ ఉభయ సభల్లో రోజూ వాయిదాల పర్వం సాగుతుండటం తెలిసిందే. దీనికి తెర దించేలా విపక్షాలను ఒప్పించేం దుకు ఓం బిర్లా కొద్ది రోజులుగా ప్రయత్నిస్తున్నారు. వాటికి కొనసాగింపుగా ఆయన సోమవారం అఖిలపక్ష భేటీ నిర్వహించారు. కాంగ్రెస్ నుంచి గౌరవ్ గొగొయ్, డీఎంకే నుంచి టీఆర్ బాలు, తృణమూల్ కాంగ్రెస్ నుంచి కల్యాణ్ బెనర్జీ తదితరులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుదిరిన సమన్వయ ఒప్పందం ప్రకారం సమాజ్‌వాదీ పార్టీ సంభాల్ అంశాన్ని, తృణమూల్ బంగ్లాదేశ్ సమస్యను లేవనెత్తేందుకు అనుమతించ˘నున్నట్టు సమాచారం. తాము డిమాండ్ చేస్తున్న మేరకు రాజ్యాంగంపై రెండు రోజుల ప్రత్యేక చర్చకు మోదీ సర్కారు ఎట్టకేలకు అంగీకరించిందని కాంగ్రెస్ పేర్కొంది. అదానీ, సంభాల్ తదితర అంశాలపై పార్లమెంటులో చర్చకు భయపడి తప్పించుకుంటోందని దుయ్యబట్టింది. ఆ పార్టీ గట్టిగా పట్టుబడుతున్న అదానీ అంశంపై చర్చకు అధికార పక్షం అంగీకరిస్తుందా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఈ విషయంలో ఇతర విపక్షాలేవీ కాంగ్రెస్‌కు దన్నుగా నిలవడం లేదు. ప్రతి సమావేశాల్లోనూ పార్లమెంటును అధికార బీజేపీ హత్య చేస్తూ వస్తోందని టీఎంసీ ఎంపీ డెరిక్ ఓబ్రియాన్ దుయ్యబట్టారు.

**అవే ఆందోళనలు.. ఉభయసభలూ నేటికి వాయిదా**

అదానీ, సంభాల్, అజ్మీర్ దర్గా సహా పలు అంశాలపై సోమవరం పార్లమెంటు అట్టుడికింది. వాటిపై చర్చకు విపక్షాలు పట్టుబట్టడంతో సోమవారం కూడా ఉభయ సభలూ కార్యకలాపాలేవీ జరపకుండానే వాయిదా పడ్డాయి. లోక్‌సభ ప్రారంభమవగానే స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు చేపట్టగా విపక్షాలు అడ్డుకున్నాయి. అదానీపై చర్చించాలంటూ నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగడంతో సభ తొలుత మధ్యాహ్నం దాకా వాయిదా పడింది. తర్వాత కూడా విపక్షాల ఆందోళనలు కొనసాగడంతో మంగళవారానికి వాయిదా పడింది. రాజ్యసభలోనూ ఇదే తంతు కొనసాగింది. అదానీ సహా పలు అంశాలపై విపక్షాలిచ్చిన 20 వాయిదా తీర్మానాలను చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు.

## కానిస్టేబుల్ హత్య కేసులో.. కొత్త ట్విస్ట్



ఇబ్రహీంపట్నం, (క్రైమ్ మిర్రర్): కానిస్టేబుల్ నాగమణి హత్యలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తొలుత పరువు హత్య అనుకున్నప్పటికీ కారణాలు వేరే ఉన్నాయని తెలుస్తున్నది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నాగమణి సోమవారం ఉదయం హత్యకు గురయ్యారు. ఇది పరువు హత్య అని తొలుత భావించినప్పటికీ పోలీసుల విచారణలో ఆస్తి గొడవలే కారణమని తెలుస్తున్నది. రాయపోల్‌కు చెందిన నాగమణి గత నెల 1న.. అదే గ్రామానికి చెందిన శ్రీకాంత్‌ను యాదగిరిగుట్టలో కులాంతర వివాహం చేసుకున్నది. అనంతరం వారు హయత్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. ఆదివారం సెలవు కావడంతో నాగమణి తన సొంత గ్రామానికి వెళ్లారు. అయితే సోమవారం ఉదయం స్కూటీపై డ్యూటీకి వస్తుండగా.. కారులో వెంబడించిన తమ్ముడు పరమేష్ ఆమెను ఢీకొట్టాడు. అనంతరం కొడవలితో మెడ నరికి చంపాడు. దీంతో అతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. విచారిస్తున్నారు. ఈ క్రమంలో ఆస్తి కోసమే చంపినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నాగమణికి తల్లిదండ్రులు లేకపోవడంతో పరమేశ్ అన్నీ తానే చూసుకున్నాడు. కాగా ఆమెకు ఇదివరకే వివాహమై విడాకుల కూడా అయ్యాయి. దీంతో తమ వారసత్వంగా వచ్చిన భూమిని మొదటి వివాహం తర్వాత తమ్ముడికి ఇచ్చేసింది. అయితే రెండో పెండ్లి చేసుకున్న తర్వాత.. ఆ భూమిలో వాటా ఇవ్వాలని గత కొంతకాలంగా తమ్ముడిపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో అక్కపై కోపంతో ఉన్న పరమేశ్ ఆమెను హత్యచేశాడు.



## మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీస్ యాక్ట్

### ఈనెల 30 వరకు అమలు ..జిల్లా ఎస్పీ డీ. జానకి వెల్లడి

మహబూబ్‌నగర్, (క్రైమ్ మిర్రర్): మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీసులు ఆంక్షలు విధించింది. శాంతి భద్రతల దృష్ట్యా జిల్లా అంతటా పోలీస్ యాక్ట్ 30ని అమలు చేస్తున్నారు. సోమవారం (డిసెంబర్ 2) నుంచి జనవరి 1 వరకు జిల్లా అంత అమలులో ఉండనున్నాయి. ఈ మేరకు జిల్లా ఎస్పీ డీ. జానకి వెల్లడించారు. ముందస్తు అనుమతి లేకుండా జిల్లాలో ఎలాంటి బహిరంగ సమావేశాలు కానీ, ఊరేగింపులు, ధర్నాలు జరుపకూడదని తెలిపారు. నిషేధిత ఆయుధాలైన కత్తులు, చాకులు, కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, నేరాలకు పురిగొల్పే ఎలాంటి ఆయుధాలను వాడకూడదని చెప్పారు. భారీగా జనసమూహాన్ని పోగుచేసే సమావేశాలు, లౌడ్ స్పీకర్లు, డీజేలపై కూడా నిషేధం ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని తెలిపారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజాపాలన అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు తెలంగాణను నిర్బంధంలోకి నెడుతున్నది. అధికారంలోకి రాగానే ప్రజాభవన్ వద్ద కంచెలు కూల్చి, ఇకపై ఆంక్షలు ఉండవంటూ హడావుడి చేసిన ప్రభుత్వం.. తాజాగా తన అసలు రంగును బయటపెట్టింది. తమ అసమర్థ పాలనను, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పోలీసులను నమ్ముకుంటున్నది. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ యాక్ట్‌ను అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నది. అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సంతోషాలను మింగేసిన కాంగ్రెస్.. ఇప్పుడు ప్రశ్నించే హక్కును కాలరాసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలు చేయగా, జిల్లాల్లోనూ పోలీస్ యాక్ట్‌ను విధిస్తున్నది. సంగారెడ్డి జిల్లాలో నవంబర్ మొత్తం పోలీస్ యాక్ట్ అమలు చేశారు. కామారెడ్డి జిల్లాలో గత నెల 7 వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నది. కాంగ్రెస్ ప్రభు త్వం ఇప్పటివరకు అధికారికంగా 13 జిల్లాల్లో పోలీస్ యాక్ట్‌ను అమలు చేయగా, అనధికారికంగా 20కి పైగా జిల్లాల్లో పోలీస్ యాక్ట్ నిబంధనలను అమలు చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి.

## వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య

ములుగు,(క్రైమ్ మిర్రర్): ములుగు జిల్లా వాజేడు ఎస్ఐ హరీశ్ ఆత్మహత్య చేసుకున్నారు. ముళ్లకట్ట సమీపంలోని హరిత రిసార్ట్స్‌లో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తున్నది. అయితే ఏటూరునాగారంలో ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఆయన సూసైడ్ చేసుకోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న ఉన్నత అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరు కొనసాగింది. ఇరువర్గాల మధ్య హోరాహోరీగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు. తెల్లవారుజామున 4 నుంచి 5 గంటల సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్టు సమీప గ్రామాల ప్రజలు చెప్తున్నారు. చెల్పాక పంచాయతీ పరిధిలోని పోలుకమ్మ వాగు గొత్తికోయగూడేనికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం పుల్లలమెద తోగు సమీపంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ శబరీశ్ పరిశీలించారు. మృతుల్లో నర్సంపేట-ఇల్లందు ఏరియా దళ కమాండర్ కుర్సం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35), డివిజన్ కమిటీ సభ్యుడు ఏగోలోపు మల్లయ్య అలియాస్ కోటి (43), ఏరియా కమిటీ సభ్యురాలు ముసకి జమున (23), ఏరియా కమిటీ సభ్యుడు కరుణాకర్ (22) ఉన్నట్టు ములుగు జిల్లా ఎస్పీ శబరీశ్ వెల్లడించారు. మిగిలిన వారిని గుర్తించాల్సి ఉన్నదని చెప్పారు. పీఎల్‌జీఏ వారోత్సవాలకు ఒకరోజు ముందు మావోయిస్టు పార్టీకి తెలంగాణలో భారీ దెబ్బ కోలుకోలేని దెబ్బతగిలింది.

## మహిళలు ఏమైనా కుందేళ్లా?

### పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి కూడా లేదు

### మోహన్ భగవత్ వ్యాఖ్యలపై రేణుకా చౌదరి ఆగ్రహం

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): వరుసగా పిల్లలను కనడానికి మహిళలు ఏమైనా కుందేళ్లా? అని కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి మండిపడ్డారు. ప్రతి జంట ముగ్గురు పిల్లలను కనాలని ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ ఇటీవల పిలుపునిచ్చారు. దేశంలో జనాభా వృద్ధి రేటు తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మహిళా నేత రేణుకా చౌదరి తీవ్రంగా స్పందించారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి కూడా లేదన్నారు. ఉద్యోగం లేని అబ్బాయిలకు అమ్మాయిలను ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రారన్నారు. మోహన్ భగవత్ ఎక్కువమంది పిల్లలను కనాలని చెబుతున్నాడని, కానీ అలా కనేందుకు మహిళలు కుందేళ్లు కాదన్నారు. ఈ మాటలు చెప్పేవాళ్లు ఎంతమంది పిల్లలను పెంచగలరు? అని ప్రశ్నించారు.

# కోకాకోలా కంపెనీని ప్రారంభించిన సీఎం రేవంత్





హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాంగ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.

**ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం.. అంబులెన్సులు ప్రారంభించిన సీఎం**

ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో 108, 102 వాహనాలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 108 సర్వీసుల కోసం 136 అంబులెన్సులు, 102 సర్వీసుల కోసం 77 అంబులెన్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను ఇతర మంత్రులు, నేతలతో కలిసి సీఎం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో 28 పారామెడికల్, 16 నర్సింగ్ కాలేజీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. 33 ట్రాన్స్‌జెండర్ల క్లీనిక్‌లను ప్రారంభించడంతో పాటు 442 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 24మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు నియామక పత్రాలు అందజేశారు. మైత్రి ట్రాన్స్ క్లీనిక్‌లు ప్రతి గురువారం సేవలందించనున్నాయి. కొత్తగా ప్రారంభించిన వాటితో కలిపి రాష్ట్రంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల సంఖ్య 37కి పెరిగింది.

## నన్ను కాల్చి చంపినా నేను పేదల పక్షానే ఉంటా : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): సీఎం రేవంత్ రెడ్డి.. మీరు నా మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, కాల్చి చంపినా నేను నోరు లేని ఈ పేద బిడ్డల పక్షపాతిగానే ఉంటానని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ గురుకుల బాట చేపట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై రేవంత్ సర్కార్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. మీ సోషల్ మీడియా లీకులు, మీరిచ్చిన స్క్రిప్ట్ ప్రకారం మతిస్థిమితం లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, మరెందరో చిల్లర మూకలు నాపై చేస్తున్న దాడికి నేను బెదరను. మీరేసే తాయిలాలకు గతంలో లొంగలేదు, భవిష్యత్తులో కూడా లొంగను. మీరు స్కూళ్లకు తాళాలు వేసుకుంటెనో, పోలీసులతో మమ్ముల అరెస్టు చేయిస్తేనో మా గురుకుల బాట ఆగుతదనుకుంటే మీ అంత మూరు?లు ఇంకొకరుండరు అని రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఇక అసలు విషయానికొస్తే.. మీరు ఎందుకు నిజాలను దాచిపెట్టాలని అనుకుంటున్నారో ప్రజలకు చెప్పండి. మీరు చెప్పకపోతే వాటిని చెప్పాల్సిన బాధ్యత మా పిల్లలకోసం మా బీఆర్ఎస్ పార్టీపై ఉంది. మీ బంగళాలో బతికే నలుగురి కోసం నలభై మంది పనిచేయొచ్చు కానీ, మా పేద పిల్లలు చదువుకునే హయత్ నగర్ ప్రతిభా పాఠశాలలో 600 మంది విద్యార్థుల స్కూల్‌ను శుభ్రం చేయడానికి కేవలం ఒకటే ఒక వృద్ధ మహిళను ఎట్ల పెడుతరు..? అదీ ఆమెకు టైంకు జీతాలు ఇవ్వకుండా..? అని ఆర్ఎస్పీ నిలదీశారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిభావంతులైన పేద పిల్లలను ఎంట్రన్స్ ద్వారా సెలక్టు చేసి వాళ్లకు అవసరమైన ఉపాధ్యాయులను ఇవ్వకపోతే వాళ్ల భవిష్యత్ కు భరోసా ఎవ్వరు..? హయత్ నగర్‌లో ఇంటర్మీడియట్‌కు ఇప్పటికీ ఇద్దరు జూనియర్ లెక్చరర్స్ లేరని పిల్లలు కన్నీరు పెట్టుకున్నారు. వాళ్లు పరీక్షలు ఎట్ల పాసైతరు? మీ పిల్లలకు టీచర్లు లేకపోతే మీరు ఊరుకుంటారా? ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పిల్లలు ఇంగ్లీష్ మాట్లాడలేని పరిస్థితి దాపురించిన పరిస్థితిని మీరెట్ల చూస్తరు? అని రేవంత్ రెడ్డిని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

## తెలంగాణ అంటే మొదటిగా గుర్తొచ్చేది కేసీఆరే : హరీశ్‌రావు



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ అంటే అందరికీ గుర్తొచ్చే పేరు కేసీఆర్.. టీఆర్ఎస్ అంటే గుర్తొచ్చే పేరు కేసీఆర్.. కానీ తెలంగాణ భవన్ అంటే అందరికీ గుర్తొచ్చే పేరు ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి పేరు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ భవన్‌లో ఎవరున్నా లేకపోయినా.. శ్రీనివాస్ రెడ్డి ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 దాకా ఉండి పోయేవారు. జల దృశ్యం కావొచ్చు.. తెలంగాణ భవన్ కావొచ్చు.. ఎక్కడైనా సమయపాలన కచ్చితంగా పాటించేవారు. జలదృశ్యం టు తెలంగాణ భవన్..ఇదీ శ్రీనివాస్ రెడ్డి ప్రస్థానం అని హరీశ్‌రావు ప్రశంసించారు. చాలా మందికి రాజకీయాల్లోకి రావాలని ఉంటుంది. ఇలా వచ్చే వారిలో ఒక్కొక్కరికి కొన్ని లక్ష్యాలు ఉంటాయి. ఆ మాదిరిగానే శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రావాలనే ఆకాంక్షతో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. జలదృశ్యంలో పార్టీ పెట్టాక మూడో రోజు శ్రీనివాస్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి కలిసి కేసీఆర్‌ను పరిచయం చేసుకున్నారు. 1999లో వెటర్నరీ ప్రొఫెసర్‌గా రిటైర్ అయ్యాను. 1969లో తెలంగాణ కోసం పోరాడి జైలుకు వెళ్లాను అని శ్రీనివాస్ రెడ్డి కేసీఆర్‌కు చెప్పారు. అప్పుడే బాగా కమిట్‌మెంట్ ఉన్న వ్యక్తి అని రామ్మోహన్ రెడ్డి కేసీఆర్‌తో అన్నారు. ఆ నిమిషం నుంచే ఆఫీసు సెక్రటరీగా మారిపోయారు శ్రీనివాస్ రెడ్డి. పార్టీతో ఇవాళ్టి వరకు 25 ఏండ్ల ప్రస్థానం శీనన్నది. ఆయనంటే అందరికీ గౌరవం. ఆయన ముఖంలో కోపం గానీ, తక్కువ చేసి మాట్లాడడం కానీ, పరుషపదజాలం కానీ ఆయన నోట ఎప్పుడూ వినలేదు. 25 ఏండ్లలో ప్రేమ, చిరునవ్వు, ఓపిక, మంచినతం చూశాను తప్ప కోపం చూడలేదు అని హరీశ్‌రావు తెలిపారు. వెటర్నరీ కాలేజీ విద్యార్థి నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శ్రీనివాస్ రెడ్డి. చెన్నారెడ్డి నాయకత్వంలో ఉద్యమం చేసి జైలుకు వెళ్లారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే బలమైన ఆకాంక్షలో ఉండే కాబట్టి కేసీఆర్ నాయకత్వంలో పని చేశారు. శ్రీనివాస్ రెడ్డి అంటే ట్రిపుల్ డీ.. డిటర్మినేషన్, డెడికేషన్, డీవోషన్. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనే డిటర్మినేషన్, బాధ్యతగా, నీతిగా, నిజాయితీగా పని చేయాలనే డెడికేషన్, కేసీఆర్ పట్ల దైవంగా పని చేయాలనే డీవోషన్ శ్రీనివాస్ రెడ్డిలో ఉన్నాయి. కేసీఆర్ ఈజ్ రైట్.. మై బాస్ అనే డివోషన్‌తో ఉండేవారు శ్రీనివాస్ రెడ్డి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో కేసీఆర్ కష్టాలను ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి. కేసీఆర్ పోరాటం, ఆమరణ నిరాహార దీక్షను దగ్గరుండి చూశారు. 2001 నుంచి ఒడిదొడుకులు, రాష్ట్ర సాధనలో వ్యూహాలు, కృషి, జేఏసీ ఏర్పాటుకు సాక్ష్యం కాబట్టి.. ఒక పుస్తకం రాయాలని శ్రీనివాస్ రెడ్డిని కోరుతున్నాను. కేసీఆర్‌కు ఎంతో నమ్మకంగా పని చేశారు శ్రీనివాస్ రెడ్డి. కేసీఆర్ కూడా భావోద్వేగానికి లోనయ్యారు. వారికి తెలంగాణ భవన్‌లో, వరంగల్‌లో వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేయాలని కేసీఆర్ ఆదేశించారని హరీశ్‌రావు తెలిపారు.


## మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

### పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు

### ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పూర్తయిన విచారణ

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్?హెచ్?ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను రేపటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్?కౌంటర్?పై డీజీపీ జితేందర్? రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్? చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. హైకోర్టు, ఎన్?హెచ్?ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్?కౌంటర్? కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్? ప్రెస్? నోట్?లో వివరాలు వెల్లడించారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్?లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్?కౌంటర్?పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్?ను దాఖలు చేసింది. మావోయిస్టుల భోజనంలో విషప్రయోగం జరిగిందని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై న్యాయస్థానం మధ్యాహ్నం విచారణను చేపట్టింది. మృతదేహాలను వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం జరపాలని పిటిషన్?లో పౌరహక్కుల సంఘం పేర్కొంది. పోస్టుమార్టాన్ని వీడియో ద్వారా రికార్డు చేయాలని సూచించారు.

## ఎడిటోరియల్



# తెలంగాణ రాజకీయ చరిత్రపై చెరగని సంతకం

**తె**లంగాణ తొలి దశ ఉద్యమ సారథి.. రెండు సార్లు ముఖ్యమంత్రి పదవి.. సుదీర్ఘ కాలం పాటు గవర్నర్ బాధ్యతలు.. చిన్న వయసులోనే మంత్రి హోదా... ఆయనే డాక్టర్ మర్రి చెన్నారెడ్డి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై చెన్నారెడ్డి వేసిన ముద్ర చాలా ప్రభావవంతమైనది. రాజకీయ దురంధరుడిగా.. పాలనాదక్షుడుగా ఆయన నడిచిన బాట అనితర సాధ్యం. తెలంగాణ రాష్ట్ర సాధనకు కారణభూతుడు కూడా ఆయనే. 1969 ఉద్యమాన్ని పతాక స్థాయికి చేర్చి.. మలిదశ ఉద్యమానికి మార్గం సుగమం చేశారు డాక్టర్ చెన్నారెడ్డి. 1971 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) అఖండ విజయం సాధించినప్పటికీ, సీపీఐ నేత ఎస్ఏ డాంగే సలహాతో ఇందిరాగాంధీ రాష్ట్ర ఏర్పాటుకు నిరాకరించారని చెబుతారు. కొన్ని రక్షణలను హామీగా పొందడంతో సరిపెట్టుకొని, చెన్నారెడ్డి టీపీఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేశారు. చెన్నారెడ్డి, 'తెలంగాణ అభిమాని, నిర్ద్వంద్వంగా తెలంగాణవాది.' చెన్నారెడ్డి మాటలు ఎంతో ప్రేరణాత్మకంగా, ఆసక్తికరంగా, ఉల్లాసంగా ఉండేవని ఆయనను కలిసిన వారు..ఆయన గురించి తెలిసిన వారు చెబుతారు. రాజకీయాలలో ఎదుగుతున్న, ఎదగాలనుకున్న యువ నాయకులకు చెన్నారెడ్డి జీవితం గొప్ప పాఠ్యగ్రంథం. ఆయనకు వున్న రాజకీయ పరిజ్ఞానం, నేతృత్వ లక్షణాలు, సంక్షోభ నిర్వహణలో నైపుణ్యత, క్లిష్టమైన రాజకీయ పరిస్థితుల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించే తీరు ఇతరులలో అరుదుగా కనిపిస్తుంది. 1950లో ప్రొవిజనల్ పార్లమెంట్‌కు నామినేట్ కావడం, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ విప్‌గా నియమితులవడం కాక ముందు, చెన్నారెడ్డి మూడు సంవత్సరాలు వైద్యవృత్తిలో వున్నారు. చిన్ననాటి నుంచి డాక్టర్ కావాలని కలగన్న చెన్నారెడ్డి తన 22వ ఏట ఎంబీబీఎస్ పట్టా తీసుకోవడం ద్వారా ఆయన కల నెరవేర్చుకున్నారు. ఆ తర్వాత వరంగల్ గాంధీ ఆస్పత్రిలో ప్రభుత్వ డాక్టర్ గా నియమితులయ్యారు. ఉద్యోగంలో చేరిన రెండు నెలల్లోనే రాజీనామా చేసి హైదరాబాద్ లో సొంతంగా రెండు హాస్పిటళ్లు ఏర్పాటు చేసి వైద్యం చేయడం మొదలుపెట్టారు. రెండేండ్ల తర్వాత ఆ రెండు హాస్పిటళ్లను మూసివేసి, తన జీవితాన్ని దేశ రాజకీయాలకు అంకితం చేశారు. 30 సంవత్సరాలు పీసీసీ వర్కింగ్ కమిటీ సభ్యునిగా ఉన్నారు. పార్లమెంటులో హైదరాబాద్ లోని విషమ పరిస్థితులను గురించి చెన్నారెడ్డి చేసిన ప్రసంగాలు నెహ్రూ, రాజాజీ వంటి వారిని ఆకర్షించాయి. దీంతో చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ విప్ గా ఎన్నికయ్యారు. 1952లో, హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికై, బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. 1967 సాధారణ ఎన్నికల తరువాత, ఇందిరాగాంధీ కేంద్ర కేబినెట్‌లో చేరమని సూచించినప్పటికీ, ముఖ్యమంత్రిగా కొనసాగడానికే మొగ్గుచూపిన బ్రహ్మానందరెడ్డి తనకు బదులుగా చెన్నారెడ్డి పేరును ప్రతిపాదించారు.

ముల్కీ ఉద్యమాన్ని నడిపేందుకు 'తెలంగాణ ప్రజా సమితి' (టీపీఎస్)ను స్థాపించిన ఏ.మదన్‌మోహన్, తన అధ్యక్ష స్థానాన్ని చెన్నారెడ్డికి అప్పగించారు. ఇది చెన్నారెడ్డి నేతృత్వ సామర్థ్యాలను, నాయకత్వ పటిమను ప్రజలు తెలుసుకోవడానికి, తరువాత జరిగిన 1971 లోక్‌సభ, 1978 అసెంబ్లీ, 1980 లోక్‌సభ, 1989 లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలలో 'భారీ విజయాలు' సాధించడానికి మార్గం సుగమం చేసింది. ఈ విజయాల వల్ల చెన్నారెడ్డి 'అద్భుతమైన నాయకత్వ నైపుణ్యం' ఉన్న వ్యక్తిగా నిరూపితమయ్యారు. ఎన్టీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి

సంతకాల సేకరణ, జైలు భరో కార్యక్రమం అద్భుతంగా ఆయన నిర్వహించడంతో రాష్ట్ర కాంగ్రెస్‌ను ఉత్తేజపరిచాయి. 1989 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ 294 సీట్లలో 181 సీట్లు గెలుచుకుంది. డాక్టర్ చెన్నారెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యారు. దాక్టర్ మర్రి చెన్నారెడ్డి వంటి వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం తెలంగాణ ప్రజల భాగ్యం. తెలంగాణ ఉద్యమానికి

ఆయన దిశానిర్దేశర, నాయకత్వ నైపుణ్యం, ప్రజలతో సన్నిహితంగా మమేకం కావడం వంటి ప్రత్యేకతలు ఆయనను అసాధారణ నేతగా నిలిపాయి. రాజకీయ చతురతతోనూ, ప్రగతిశీల ఆలోచనలతోనూ, అత్యున్నత ప్రజాసేవా దృక్పథంతోనూ ఆయన తన సేవలు అందించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర అపూర్వం, అపురూపం. దీనిపై రెండో మాట లేదు. వర్తమాన తెలంగాణ విజయగాథలో చెన్నారెడ్డి స్ఫూర్తి ప్రతిబింబిస్తున్నది. ఆయన విలువలు, ఆలోచనల నుంచి మనం ఎన్నో, ఎన్నెన్నో పాఠాలు నేర్చుకోవాలి. మర్రి చెన్నారెడ్డి లేకుండా తెలంగాణ ఉండేది కాదు. అందుకే ఆయన చిర స్మరణీయులు. తెలంగాణ రాజకీయ చరిత్రలో చెరగని సంతకం.

**తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ఏడాది పదవీకాలాన్ని పూర్తిచేసుకుంటున్నారు. అనేక ప్రచారాలు, ఒత్తిళ్ల మధ్య కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక ఏడాది పాటు ముఖ్యమంత్రిగా బాధ్యతలను పూర్తిచేయడమనేది పెద్ద విషయమే. అయితే ఈ ఏడాదిలో ఆయన ఏం సాధించారో చూడటం కూడా అవసరమే.**



# రేవంత్ రెడ్డి ఏడాది పాలన!

వై ఎస్ రాజశేఖర్ రెడ్డి లా రేవంత్ రెడ్డి జీన్స్ లో కాంగ్రెస్ రక్తమున్న నాయకుడు కూడా కాదు. భారతీయ జనతా పార్టీ మూలాలతో, తెలుగుదేశం పార్టీ శిక్షణలో రాటుదేలి ఎదిగిన నాయకుడు! అలాంటి రేవంత్ రెడ్డి కొన్ని తరాలుగా కాంగ్రెసు పార్టీనే నమ్ముకుని ఉన్న నాయకులందరినీ బైపాస్ చేసి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించగలిగారంటే.. అది కేవలం ఆయన కష్టార్జితం. శ్రమ ఫలం.

రేవంత్ రెడ్డి దూకుడు, కష్టనష్టాలకు వెరవని తత్వం ఇవన్నీ కలిపి ఆయనను రేసులో ముందంజలో ఉంచి ముఖ్యమంత్రి అయ్యేలా చేశాయి. సీఎం పదవికి తాను ఎంపిక కావడానికి దారి తీసిన కారణాలు, పార్టీ అధిష్ఠానాన్ని ఇంప్రెస్ చేసిన అర్హతలు ఏవైనా కావొచ్చు గాక.. ఎన్నయినా ఉండవచ్చు గాక.. పదవిలో కలకాలం కొనసాగడానికి అవి చాలవు అనే సంగతి రేవంత్ కు చాలా బాగా తెలుసు. అందుకే సీఎం అయ్యేదాకా ఒక తీరు .. అయిన తర్వాత మరో తీరు అన్నట్టుగా ఆయన తన పనితీరును నిర్దేశిరచుకున్నారు.

'ఆరు గ్యారంటీలు' అనే జనాకర్షక హామీలతో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డి.. పగ్గాలు చేపట్టిన వెంటనే రెండింటిని నెరవేర్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు. ఆరోగ్య శ్రీ బీమా లిమిట్ ను పది లక్షల రూపాయలకు పెంచారు. సర్వత్రా జనామోదం పొందిన నిర్ణయాలు అవి. ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చిన తర్వాత తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరిస్తున్న విధానాలు, దూకుడు విషయంలో సహచరులు నోరెత్తలేక మౌనంగా ఉండి పోయే పరిస్థితిని సృష్టించాలని రేవంత్ రెడ్డి ముందుగానే ఒక స్థిరాభిప్రాయానికి వచ్చినట్లుగా కనిపిస్తోంది. ఆయన పనితీరు దానికి తగ్గట్టుగానే ఉంది. దానికి తగ్గట్లుగానే ఆయన పని చేసుకుంటూ పోతున్నారు. పార్టీలో సీనియర్ సహచరులలో అసంతృప్తి రాకుండా తనకు చేతనైన చర్యలు తీసుకుంటున్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఎన్నికల ఫలితాల సమయంలోనే డిప్యూటీ ముఖ్యమంత్రిగా కూర్చుండబెట్టారు. అప్పటి వరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నివాసం గా ఉన్న భవంతిని, తన జమానాలో డిప్యూటీ అయిన భట్టికి కేటాయించారు. అంతేకాదు, అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో ముఖ్యమంత్రితో సమానంగా భట్టివిక్రమార్కకు ప్రాధాన్యం ఇస్తూ వచ్చారు. చివరికి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే ఫోటోల విషయంలో కూడా ముఖ్యమంత్రితో సమానంగా భట్టి విక్రమార్క ఫోటోలు కూడా పెట్టిస్తూ ఆయనను సంతృప్తి పరిచారు.

పరిపాలన పరంగా తన ముద్ర చూపించుకోవడం లక్ష్యంగా, తాను మాత్రమే చేయగలిగిన శైలి పనులు ఇవి అనిపించేంత దూకుడుగా ఆయన నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభించారు. తెలంగాణ చరిత్రలోనే హైడ్రా కూల్చివేతలు ప్రత్యేక అధ్యాయం! నీటి వనరులను, సరస్సులు, కాలువలను కాపాడడానికి చాలా మొండి ధైర్యంతో హైడ్రా ఆలోచనకు రేవంత్ రూపకల్పన చేశారని చెప్పాలి. అన్ని రకాలుగానూ.. ఇంతటి వైభవోపేతమైన భాగ్యనగరం.. వర్షాకాలంలో దుర్భర జీవితానికి ఆలవాలం అవుతున్నదంటే.. నీటివనరులు శాశ్వత దురాక్రమణలకు గురై ఉండడమే అనే కఠోరసత్యాన్ని సీరియస్ గా పట్టించుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

నీటి వనరుల ఆక్రమణల విషయంలో ఎంతటి వారి ఆస్తులైనా సరే, ఎంత విలువైన నిర్మాణాలు అయినా సరే.. వెనక్కు తగ్గేది లేదని.. సమూలంగా నేలమట్టం చేసేయడమే అని ఆయన పలు సందర్భాల్లో నిరూపించుకుని ముందుకు సాగారు.

అలాగని, రేవంత్ రెడ్డి పరిపాలనలో లోపాలు లేవని చెప్పలేం. సకాలంలో రైతుబంధు నిధులు ఇవ్వకపోగా రుణమాఫీ చేస్తానని ప్రకటించిన హామీ ఇవాల్టి దాకా పూర్తి స్థాయిలో అమలు కాలేదు. హైడ్రా కూల్చివేతల విషయంలో చిన్న చిన్న అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. మూసీ నది ప్రక్షాళన విషయంలో పేదల ఇళ్లు కూల్చి వేయడం అనేది పెద్ద రాద్ధాంతంగా మారిపోయింది. మూసీ నదిని ప్రక్షాళన చేయడం ఆ ప్రాంతం మొత్తానికి పూర్వవైభవం తీసుకురావడం అనేది అతి పెద్ద బృహత్కార్యం. ఇలాంటి కార్యాన్ని తలపెట్టినప్పుడు అవాంతరాలు రావడం సహజం. రాజకీయ అభ్యంతరాలను పట్టించుకోకుండా ప్రజలకు మంచి చేస్తున్నానా లేదా, అలాగే తన నిర్ణయం వలన ఎన్ని పేద కుటుంబాలు పూర్తిగా ఛిద్రమవుతాయి అందుకు తన ప్రభుత్వం చూపగలిగిన పరిష్కారం ఏమిటి? ఇలాంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. పేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా వారి ఉపాధులు ఏమాత్రం దెబ్బ తినకుండా వారు అదనపు ఇబ్బందులు పడకుండా తన ఆత్మ సాక్షికి తెలిసేలాగా పరిష్కారాలను చూపగలి గారా లేదా అనేది ముఖ్యం. ఆ విషయంలో రేవంత్ రెడ్డి ఇంకా పూర్తిగా దృష్టి సారించినట్లుగా అనిపించడం లేదు

మరోవైపు, సీఎం మార్పు బూచీనా చూపిస్తే రేవంత్ రెడ్డి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడానికి, ఆయనలో ఒకరకమైన భయాన్ని రేకెత్తించడానికి ప్రతిపక్షాలు తమ శక్తివంచన లేకుండా పనిచేస్తూనే ఉన్నాయి. కేటీఆర్, కిషన్ రెడ్డి వంటి విపక్ష నాయకులు ఇప్పటికి కొన్ని వందల సార్లు.. రేవంత్ రెడ్డి పదవి త్వరలోనే పోతుందని చెబుతూ వచ్చారు. కానీ వారి అలాంటి మైండ్ గేమ్ కు రేవంత్ ఏ మాత్రం లొంగలేదు. మరింత దూకుడుగా, మరింత ఆత్మవిశ్వాసంతో, మరింత ఘనంగా అడుగులు వేస్తున్నారు. అవినీతి మరకలు తనకు అంటకుండా చూసుకుంటున్నారు. ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలియడం గొప్ప అనే సిద్ధాంతాన్ని ఆయన కూడా పాటిస్తున్నారు. ప్రజాందోళనల్ని ఆయన గౌరవిస్తున్నారు. ఒక రాజకీయ నాయకుడికి ఇది చాలా ముఖ్యమైన లక్షణంగా ఉండాలి. చాలా మంది ప్రజాందోళనల్ని గుర్తించకుండా, గౌరవించకుండా.. తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటూ ఉంటారు. రేవంత్ రెడ్డి అలాంటి తప్పులు అంతగా చేయడం లేదు. ఒక పార్టీ అధికారంలోకి వస్తే.. తొలి ఏడాదిలోనే మేనిఫెస్టో మొత్తం పూర్తిచేసేస్తుందని, చేసేయాలని ఎవ్వరూ ఆశించరు. కానీ హామీల గురించి ప్రతిపక్షాలు ప్రతినిత్యం గోలచేస్తూనే ఉన్నాయి. రేవంత్ అన్ని హామీలకు డెడ్ లైన్ల సహా ఒక కార్యచరణ ప్రణాళిక ప్రకటిస్తే.. ప్రతిపక్షాల నోర్లకు తాళాలు పడతాయి. ఆయన ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

**మ**హారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం స్థానాలు 288. కనీస మెజారిటీ 145. ప్రస్తుతం బీజేపీకి సొంతంగా 132 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. శివసేన (షిండే) పార్టీ తరఫున గెలిచన వారి సంఖ్య 57. ఎన్సీపీ (అజిత్) పార్టీ తరఫున 41 మంది గెలిచారు. ప్రస్తుతం బీజేపీ ఫార్ములా ప్రకారం.. సీఎం సీటు బీజేపీ నేతకు, షిండే, అజిత్ లకు డిప్యూటీ సీఎం పదవులు అని అంటున్నారు. మొన్నటి వరకూ షిండేకు డిప్యూటీగా ఉన్న దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అవటం దాదాపు ఖాయమైంది. గతంలో తను సీఎంగా వ్యవహరించినప్పటికీ ఫడ్నవీస్ అవసరార్థం ఆ తర్వాత షిండేకు డిప్యూటీగా చేశాడు కాబట్టి, ఇప్పుడు షిండే ఆయనకు డిప్యూటీగా చేయడంలో పెద్ద ఘోరం ఏమీ లేదనేది బీజేపీ థియరీ. ఇక రెండవ డిప్యూటీ సీఎం పాత్రను అజిత్ పవార్ మరోసారి పోషిస్తాడు. అజిత్‌కు ఈ సర్దుమాటు సరే.. కానీ షిండే లోనే అసంతృప్తి ఉంది. మోడీ, షాలు ఏది చెబితే అది అని అంటున్నారాయన. కానీ నిజం. బీజేపీ తన అవసరార్థమే షిండేకు సీఎం సీటు ఇచ్చింది. అయినా ఇప్పుడు ప్రతీకారం అయితే గట్టిగానే ఉండొచ్చు. బీజేపీ కోరిక మేరకే షిండే శివసేనను చీల్చు కొచ్చారు. బీజేపీతోనే కలిసి సాగుతున్నారు. అయినా షిండేకు చుక్కలు కనిపించడం ఖాయం. పైగా ఇలాంటివి బీజేపీకీ అలవాటైనవే. కాబట్టి తన వద్ద 57 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని షిండే మురిసిపోవాల్సిందేమీ లేదు! వారిలోంచి మరో షిండేను పుట్టించాల్సిన అవసరం కూడా ఇప్పుడు బీజేపీ లేదు. గంప గుత్తగా శివసేనను బీజేపీ లో విలీనం చేసేసుకున్నా అరిచి గగ్గోలు పెట్టే నాథుడు లేడు! బీజేపీ అనుకుంటే.. ఈ విలీనం రోజుల వ్యవధిలో పూర్తవుతుంది. షిండే ఒక్కడూ అప్పుడు గగ్గోలు పెట్టినా పట్టించుకునే వారు ఉండరు. అప్పుడు ఉద్ధవ్ కు నువ్వు నామాలు పెడితే, ఇప్పుడు నీకు బీజేపీ నామాలు పెట్టిందనే మాటే సర్వత్రా వినిపిస్తుంది.

# బీజేపీ నుంచి షిండే, అజిత్ ల ఎగ్జిట్ ఎన్నడు?



శివసేనను చీల్చుకొచ్చినప్పుడు తనను సీఎంగా చేశారు కాబట్టి, ఇప్పుడు కూడా తననే సీఎంగా చేయాలనే డిమాండ్ ఆయన వైపు నుంచి వినిపించింది. ఇలాంటి డిమాండ్ చేసినందుకే కదా.. ఉద్ధవ్ ఠాక్రేని బీజేపీ దెబ్బతీసిన విషయం షిండేకు తెలియనిది కాదు!

రాజీ పడటం మినహా షిండేకు మరో మార్గం లేదు. ఆయన ఆ మాత్రం లౌక్యం తెలియనివాడూ కాదు. అయితే సీఎం హోదాలో ఉన్నప్పుడే షిండే పలు సార్లు అలిగాడు. తనను సీఎంగా కూర్చోబెట్టి మొత్తం బీజేపీ వాళ్లు ఆడుకుంటున్నారనే ఆక్రోశం ఆయనలో గతంలోనూ ధ్వనించింది. ఒక దశలో ఆయన అలిగి వెళ్లిపోయారనే ప్రచారమూ జరిగింది. సీఎంగా తను ఉండగా.. కేబినెట్ గురించి అయినా, మరో విషయంలో అయినా డిప్యూటీ సీఎం ఢిల్లీకి వెళ్లి చర్చించి రావడం గురించి షిండే నొచ్చుకున్నారు! అయితే అప్పుడు అలా నొచ్చుకున్నా పెద్ద మార్పేం కనిపించలేదు. గత్యంతరం లేక బీజేపీతోనే షిండే ఎన్నికలకు వెళ్లారు. మరి ఇప్పుడు ఆయన కొత్తగా

చేయగలిగింది ఏమీ లేదనే చెప్పాలి. ఐతే, షిండే డిప్యూటీ సీఎం తీసుకోకపోవడమే మంచిదని. కావాలంటే కేంద్ర మంత్రి పదవి, లేదా ఈ కూటమి కన్వీనర్ వంటి పదవి తీసుకుంటే మంచిదని అనేది ఆయన సన్నిహితుల సలహా. అయితే ఏ హోదాలో ఉన్నా, షిండే కు పెద్దగా ప్రాధాన్యత ఉండదనేది మాత్రం

ఇక అజిత్ పవార్ సంగతి సరే సరి. ఆయనకు పెద్దగా ఆశలు లేవు. కేసులు, ఇబ్బందులు లేకపోతే చాలు. మంత్రి పదవి, డిప్యూటీ సీఎం.. హోదాల గురించి పట్టించుకునే పరిస్థితి ఉండదు గతంలో తాము తీవ్ర అవినీతి పరుడుగా చెప్పిన అజిత్ కు బీజేపీ ఎప్పుడో మంచివాడనే సర్టిఫికేట్ ఇచ్చింది. కాబట్టి.. బీజేపీ ప్రాపంకంలో అజిత్ బ్యాలెన్స్ రాజకీయ జీవితం కొనసాగవచ్చు! అది ఆయన అదృష్టం. కానీ, అజిత్ ను బీజేపీ వదిలించుకోవాలనే డిమాండ్ కమలం పార్టీలోని ఒక వర్గం నుంచి వినిపిస్తూ ఉంది. అవసరానికి తీసుకున్నారు సరే, ఇప్పుడు అతడి అవసరం లేదని, ఇక శంకరగిరి మాన్యాలు పట్టించాలని ఈ వర్గం వాదిస్తూ ఉంది. కాబట్టి.. అజిత్ వీలైనంతా సాగిలా పడటమే మిగలవచ్చు!

ఏదేమైనా, మహారాష్ట్ర రాజకీయాల్లో షిండే, అజిత్ పేర్లు ఇక వీలైనంత తక్కువగా, వీలైనంత చిన్నగా వినిపిస్తాయి. వచ్చే ఎన్నికల నాటికి వీరిని రాజకీయ చిత్రం నుంచి వీరి ప్రాధాన్యత తగ్గుతుంది. అసలు వీరొకరు ఉన్నారనే విషయాన్ని ప్రజలు, పరిశీలకులు కూడా పట్టించుకోని పరిస్థితి రావచ్చు.

# రెప్పపాటులో ఘోర ప్రమాదం..

## ఛిద్రమైన చిరువ్యాపారుల శరీర భాగాలు





**-అదుపుతప్పి కూరగాయలు అమ్ముకునేవారిపైకి దూసుకెళ్లిన లారీ**

**ఆలూరు రోడ్డు ప్రమాదంలో నలుగురి మృతి..9మందికి తీవ్ర గాయాలు**

**కన్నీటి పర్యంతమైన ఆలూరు గ్రామం**

**మృతులకు సీఎం సంతాపం,మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు**

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గేట్ ను అనుకుని ఉన్న హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.లారీ రూపంలో వచ్చిన ప్రమాదం రోడ్డుపక్కనే చిరు వ్యాపారం చేసుకునే రైతులను రెప్పపాటు కాలంలో కానరాని లోకానికి తీసుకెళ్ళింది.హైదరాబాద్ బీజపూర్ రహదారిలో మితిమీరిన వేగంతో వెళ్తున్న లారీ ఒక్కసారిగా కూరగాయలు అమ్ముకునేవారిపైకి దుసుకెళ్ళింది.ఘటనలో నలుగురు మృతి చెందగా..మరో 9మందికి తీవ్రంగా గాయాలయిన్నట్టు సమాచారం.క్షతగత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**కన్నీటి పర్యంతమైన ఆలూరు**

విషయం తెలుసుకున్న ఆలూరు గ్రామం కన్నీటి పర్యంతమైంది.రోజులాగానే కూరగాయలు అమ్ముకోవడానికి వెళ్లిన వారు ప్రాణాలు కోల్పోయారని తెలిసి కుప్పకులారు.లారీ చక్రాల కింద మరణించిన మృతుల వివరాలిలా ఉన్నాయి

- శమల సుజాత భర్త వెంకటేష్,గ్రామం నాంచేరి
- నక్కలపల్లి రాములు (45)అంజయ్య, గ్రామం ఆలూరు
- దామరగిద్ధ కృష్ణ (22)తండ్రి జంగయ్య, గ్రామం ఆలూరు
- చేవెళ్ల ఆసుపత్రికి వచ్చిన తరువాత మరొకరు మృతి చెందారు.

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించండి:సీఎం రేవంత్**

ఆలూరు రోడ్డు ప్రమాదంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారిపట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.బాధితులను పలు రాజకీయ పార్టీ నాయకులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి,చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ భీమ్ భరత్,ఎమ్మెల్యే కాలే యాదయ్య,కే.ఎస్ రత్నం పరామర్శించారు.



# ట్రస్మా ఆధ్వర్యంలో ముగిసిన ప్రధానోపాధ్యాయుల కాన్ఫరెన్స్





### యూ డైస్ ప్లస్ లో విద్యార్థుల వివరాలు నిర్లక్ష్యం చేయొద్దు

**కూకట్‌పల్లి, డిసెంబర్ 02 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా ) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హెడ్మాస్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించారు. కుత్బుల్లాపూర్ సూరారం లోని విజిపి ఫంక్షన్ హాల్ లో ఎనర్జీ టు సినర్జీ న్యూ డైరెక్షన్స్ 2025 అనే అంశంపై పాఠశాల యాజమాన్యం, హెడ్మాస్టర్లకు ఒక్క రోజు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యు డైస్ ప్లస్ తోపాటు ఇతరత్రా ఆన్లైన్, అపార్, ఎన్ ఈ పి సమస్యలపై సమగ్రంగ అధికారులు వివరించారు. ఆన్లైన్ పనులను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. ఎప్పటికప్పుడు అప్డేట్స్ ను త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టి కి తీసుకురావాలని కోరారు. స్టేట్ ప్లానింగ్ కో ఆర్డినేటర్ మురళి కృష్ణ, మేడ్చల్ జిల్లా అకాడమిక్ మనిటరింగ్ అధికారి రవీందర్ రాజు, ఏఎచ్ పి ఎస్ రీజినల్ డైరెక్టర్ కౌశిక్ రెడ్డి, విస్బిల్టీ అఫ్ లెర్నింగ్ మెంటార్ అండ్ ట్రైనర్ రఘురామ్, లు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చి పలు అనుమానలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రయివేట్ యాజమాన్యాలు అప్రమత్తం గా ఉండాలన్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చే నూతన ఆన్లైన్ ల అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే రామేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు రాంచంద్రర్, చింతల మల్లేష్, హన్మంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి సోమశేఖర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుపాకీతో కాల్చుకొని ఎస్ఐ హరీష్ ఆత్మహత్య





వాజేడు క్రైమ్ మిర్రర్ న్యూస్: ములుగు జిల్లా వాజేడు మండలంలోని పూసూరు గోదావరి బ్రిడ్జి వద్దగల ఫెరియాడో రిసార్ట్ లో వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్ తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని బలన్మరణానికి పాల్పడ్డ ఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్ఐ హరీష్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామం, 2020 వ సంవత్సరం బ్యాచ్ కు చెందిన హరీష్ గత ఆరు నెలల నుండి వాజేడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా విధులు కొనసాగిస్తున్నాడు. పూసూరు వద్దగల ఫెరియాడో రిసార్ట్ లో తన రివాల్వర్ తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకోవడంతో విషయం తెలుసుకున్న రిసార్ట్ సిబ్బంది విషయాన్ని వెంటనే వాజేడు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి పోలీస్ ఉన్నతాధికారులు చేరుకొని రిసార్ట్ లో ఆత్మహత్య చేసుకున్న గదిని పరిశీలించి సూసైడ్ గల కారణాలపై ఆరా తీసి విచారణ చేపట్టారు. వ్యక్తిగత సమస్యలా..., కుటుంబ కలహాలు కారణమా....?, వారం రోజుల్లో నిశ్చితార్థం ఇంతలో ఇలా...పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఐ హరీష్ ఆత్మహత్య చేసుకోవడానికి వ్యక్తిగత సమస్యలే కారణమని ప్రాథమికంగా తెలుస్తోందని, కేసు నమోదు చేసి ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేపట్టి పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఎస్ఐ తో ఉన్న అమ్మాయి ఎవరన్న దానిపై విచారణలో తెలుస్తుందని అన్నారు. పై అధికారుల ఒత్తిడా...? అన్న ప్రశ్నకు పోలీస్ డిపార్ట్మెంట్ లో పై అధికారుల ఒత్తిడి అంటూ ఏమీ ఉండదని అన్నారు. ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి వుంది.



# ఆల్విన్ కాలనీ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తా...

**పాపమ్మ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీ ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...**

**కూకట్‌పల్లి, డిసెంబర్ 02 (క్రైమ్ మిర్రర్) :** ఆల్విన్ కాలనీ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి తీర్చిదిద్దుతాననిపిఎసి చైర్మన్,శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పాపమ్మ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీ ముఖద్వారంను పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లిఎమ్మే అరికపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పాపమ్మ కాలనీ లో కాలనీ ముఖ ద్వారం ప్రాంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ ముఖద్వారం కాలనీ కి చిరునామాకు సంకేతంగా ఉపయోగపడుతుంది అని అన్నారు. కాలనీ కి గుర్తుగా తోడ్పడుతుంది అని, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటది అని, పాపమ్మ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కాలనీ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, జిల్లా గణేష్, మరేళ్ల శ్రీనివాస్, కాశినాథ్ యాదవ్, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, నాగరాజు, ఖలీమ్, గణేషన్, కాలనీ వాసులు పాపమ్మ, రాంచందర్, వేలు, రాము, కృష్ణ, త్రినాథ్, వెంకటరావు, మాధవరావు, శ్రీను, కుమార్, నరేందర్, నందు, రామరాజు, జీవన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ధృవపత్రాలతో దరఖాస్తు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**తిరస్కరించి చేతులు దులుపు కోవడం సరైంది కాదు**

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 02 (క్రైమ్ మిర్రర్):** జీవో నెంబర్ -76 ద్వారా తప్పుడు ధృవపత్రాలతో ఇంటి పట్టాలకు దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తులు రద్దు చేసి చేతులు దులుపు కోవడం సరైంది కాదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు.సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇల్లు ఉండి యాజమాన్య హక్కు లేని వారి కోసం ప్రవేశ పెట్టిన జీవో నెంబర్ -76 ద్వారా అక్రమ పద్ధతిలో రైతు బజార్ స్థలాన్ని దోపిడీకి ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు రెవిన్యూ అధికారులు,జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడంతో గత నెల 23వ తేదీన హైదరాబాద్ లోని జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో ప్రజావాణీలో ఫిర్యాదు చేయడంతో అక్కడి నుండి కలెక్టర్ కు కలెక్టర్ నుండి తహసీల్దార్ కు సిఫారసు చేయగా 30వ తేదిన అట్టి దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని తెలిపారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొత్తగూడెం నడిబొడ్డున సుమారు 10 కోట్ల రూపాయల విలువైన రైతు బజార్ స్థలాన్ని కౌన్సిలర్ షాహెర ఆమె భర్త,యూసుఫ్ మాజీ కౌన్సిలర్ భాస్కర్,పార్వతి పేర్ల మీద అదేవిదంగా గాజులరాజం బస్తీలో సుమారు 2కోట్ల రూపాయల విలువైన భూమిని కౌన్సిలర్ రావి మమత ఆమె భర్త రాంబాబు పేర్లతో దొంగ డాక్యుమెంట్లు సృష్టించి, ఇళ్ళు లేని ప్రాంతంలో ఇల్లులు వున్నట్టు తప్పుడు ధృవపత్రాలు సృష్టించి, ఆస్థలాలను వేరే వారి వద్ద కొనుగోలు చేసినట్టు నఖిలి పత్రాలు సృష్టించచరాని ఇంత తతంగం నడిపినా వారిపై,వారికి సహకరించిన వారిపై రెవిన్యూ అధికారులు పోలీస్ వారికి ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, సాయి,మాలోతు వీరు నాయక్, వంగా రవిశంకర్,ఈసం మురళి తదితరులు పాల్గొన్నారు

# కోదాడ నియోజకవర్గంలో 100 కోట్లతో రోడ్ల అభివృద్ధి

## కోదాడ నియోజకవర్గంలో 100 కోట్లతో రోడ్ల అభివృద్ధి-

## 25 కోట్లతో మోతె డబల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన-

## డబల్ రోడ్డు తో పాటు ఇంటర్నల్ సిమెంటు రోడ్ల నిర్మాణం చేపడుతాం-

## కోదాడ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధి మా లక్ష్యం

**కోదాడ, డిసెంబర్ 02 ( క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో మన ప్రియతమ నాయకులు, భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు అయిన శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి, కోదాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం కొన్ని వందల కోట్ల బడ్జెట్ ప్రకటించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ, కోదాడ పట్టణానికి 100 పడకల ఆసుపత్రి హాస్పిటల్ లో ప్రజలు సౌకర్యార్థం సిటీ స్కాన్ ఏర్పాటు, రైతుల కొరకు కొన్ని లిఫ్టులు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. కోదాడ నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలు పారుదలై మంచి పంటలు పండే విధంగా చర్యలు తీసుకుంటాం, 40 కోట్లతో రెడ్డి కుంటకు లిఫ్ట్ మంజూరు చేసాం, సాగునీటికి తాగునీటికి విద్య కొరకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం, సామాన్యులకు అనుకూలంగా వసతులు కల్పిస్తున్నాం, గడచిన సంవత్సరం పాలనలో పది సంవత్సరాలు చేయని అభివృద్ధి చేసి చూపించాం, కాళేశ్వరం ద్వారా నీటి చుక్క రాకపోయినా ఈ వానాకాలం రాష్ట్రంలో 66.7,ఎకరాలలో 45 లక్షల మంది రైతులు 1503 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించామని దేశంలో మరెక్కడ ఇంత పంట రాలేదని మంత్రి తెలిపారు. సన్నాలకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని, సుమారు 40000 కోట్ల రూపాయలు ఈసారి వరి ధాన్యం పంట వల్ల రైతుల ఖాతాలో జమచేస్తున్నామని, మంచిగా పాలన అందిస్తూ అందరి ఆశీస్సులు పొందుతున్నామని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలుపరుస్తున్నామని మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లు వరకు విద్యుత్తు ఉచితంగా అందిస్తున్నామని రైతు భరోసా సంక్రాంతి పండుగ తర్వాత రైతు ఖాతాలో జమ



చేస్తాము అని వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల కొరకు మెస్ ఛార్జీలు డైట్ చార్జీలు పెంచామని విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ కార్యక్రమంలో కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మరియు జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్, మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో వేణుమాధవ్, ఏసిపి నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఇ ఇ సీతారామయ్య, మోతే తాసిల్దార్ ఎస్ సంఘమిత్ర, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

## నందిగామ సిఐ ప్రసాద్

**క్రైమ్ మిర్రర్, నందిగామ:** నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయని నందిగామ సీఐ ప్రసాద్ అన్నారు. సోమవారం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామాల్లో దాతల సహాయక తో ఏర్పాటు చేసిన 11 సీసీ కెమెరాలను వెంకమ్మగూడ గ్రామములోని పోచమ్మ, ఎల్లమ్మ, హనుమాన్, మల్లన్న, బీరప్ప ఆలయాలకు ఇన్స్పెక్టర్ ప్రసాద్ లో ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ ప్రసాద్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలు బియ్యని వీరేందర్ గౌడ్, గుండాల వేణు గోపాల్, గొల్లపల్లి అశోక్, గుండాల సాముాలయ్య, మొగలిగిద్ద మధు, ను సీఐ ప్రసాద్, ఎస్ ఐ గోపాల క్రిష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

# పోలీసుల తనిఖీలు.. రెండు చోట్ల గంజాయి పట్టివేత



**కోదాడ డిసెంబర్ 02 క్రైమ్ మిర్రర్:** కోదాడ మండలం చిమిర్యాల వద్ద సోమవారం వాహనాల తనిఖీల్లో 250 గ్రాముల గంజాయిని షేక్ మక్దూం పాషా s,/o కాశీం పాషా మజీద్ బజార్ నయా నగర్ కోదాడ పిట్టల యోగేందర్ s/o నరసింహారావు దొరకుంట వద్ద నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు . కోదాడ పట్టణ శివారులో కూడా వాహనాల తనిఖీల్లో భూక్య గోపాలకృష్ణ. వీరబోయిన మధు. వీరి నుంచి 150 గ్రాముల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు .రెండు కేసుల్లో 400 గ్రాముల గంజాయిని, ఒక పల్సర్ బైక్ ని స్వాధీనం చేసుకున్నారు. నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# వట్టినాగులపల్లి దళిత రైతుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా

## నార్సింగి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత రైతులకు అండగా నిలుస్తుందని ఎవరూ అధైర్యపడవద్దని నార్సింగి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ తెలిపారు. దళిత రైతులు తమ భూమిని హౌసింగ్ బోర్డుకు కేటాయిస్తున్నారని సోమవారం మైలారం ప్రదీప్‌కుమార్‌ను కలిసి విన్నవించారు. సమస్యను అడిగి తెలుసుకోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి దళిత రైతులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు.పీ సందర్భంగా మాట్లాడుతూ వట్టినాగులపల్లిలోని సర్వే నెంబర్ 132లో 56 ఎకరాల అలాట్ చేశారంటూ హౌసింగ్ బోర్డు సిబ్బంది దళిత భూములు లాకోవడానికి వచ్చారన్నారు. వారిని వట్టినాగులపల్లి దళితులు, బీసీ కులస్తులు అడ్డుకున్నారన్నారు. రైతులు గత 70 సంవత్సరాల నుంచి సాగు చేస్తున్న ఈ భూమిలో హౌసింగ్ బోర్డుకు ఎలా ఇస్తారని దళితులు, రైతులు ప్రశ్నిస్తున్నారన్నారు. దళితుల భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. దళిత రైతులకు అండగా ఉంటాం అన్నారు. పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టిటకి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఏది ప్రజల ప్రభుత్వం అని కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి అని దళితులకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా టీపీసీసీ డెలిగేట్ లీడర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

**కోదాడ డిసెంబర్ 2(క్రైమ్ మిర్రర్ ):**–ఈరోజు కోదాడ పట్టణంలోని టీ పి సి సి డెలిగేట్ లీడర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల, ఇరిగేషన్ శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైయారు. ఆయన సమక్షంలో కేక్ కట్ చేసి లక్ష్మీనారాయణ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ లక్ష్మీనారాయణ రెడ్డి నవతరానికి నాయకుడు, యువతరానికి ఆదర్శప్రాయుడు అన్నారు. అతను ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వెనిపెల్లి చందర్రావు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ డిసెంబర్ 02(క్రైం మిర్రర్ ): విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. పట్టణంలోని కొమరబండ వై జంక్షన్ సమీపంలోని మహాత్మా గాంధీ జ్యోతి బాపూలే బీసీ విద్యాలయాన్ని సోమవారం సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను వివరాలడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత మంత్రి ఉత్తమ్ దంపతులను విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ శోభారాణి, గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించిన వారిపై ఎదురు దాడులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే ఎదురుదాడికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు. కార్పొరేషన్ పరిధిలోని జనప్రియ మహానగర కాలనీ 7వ బ్లాక్ లో గుట్టు చప్పుడు కాకుండా సెల్లార్ లో వాచ్మెన్ రూమ్ అని రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని 3వ డివిజన్ విజయలక్ష్మి రాజు కి కాలనీవాసులు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు ను అడ్డగించి కబ్జాదారులు దాడికి ప్రయత్నించారనీ తెలిపారు. వెంటనే ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేయగా టౌన్ ప్లానింగ్ అధికారులు వచ్చి వారిపై చర్యలు తీసుకొని పనులు నిలిపేయడం జరిగిందని కార్పొరేటర్ ఓ ప్రకటనలో తెలిపారు.





# ఉత్తమ్ కుమార్ రెడ్డి,పద్మావతి రెడ్డి ల చిత్రపటానికి పాలాభిషేకం

## కాంగ్రెస్ నాయకులు రాయపూడివెంకటనారాయణ-

**కోదాడ: డిసెంబర్ 02(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలోనే కోదాడను అభివృద్ధిలోనే మొదటి స్థానంలో నిలుపేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి నిరంతరం కృషి చేస్తున్నారనిమలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులురాయపూడివెంకటనారాయణ అన్నారు. కోదాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , పద్మావతి రెడ్డి ల చిత్రపటానికి ఈ సందర్భంగా పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లలో ధ్వంసమైన కోదాడను పునర్నిర్మిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు చరిత్రలో నిలిచిపోతారని ఆయన అన్నారు సుమారు 400 కోట్ల రూపాయలతో కోదాడ నియోజకవర్గంలో వివిధ పనులకు మంత్రి దంపతులు శ్రీకారం చుట్టారని కోదాడ నియోజకవర్గం రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా అవుతుందని అన్నారు.

# అతి వేగంగా బైక్ నడుపుతూ వ్యక్తిని ఢీ కొట్టి పరారైన యువకుడు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** స్థానిక గాయిత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాదితుడులైసెన్స్ లేని యువకునిపై కేసు నమోదు శంకర్ పల్లి %-% 2-12-2024 : శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుందరయ్య తెలిపిన వివరాల ప్రకారం గత నెల 28వ తేదీన స్థానిక బేస్త సత్యం (50), స్థానిక చౌరస్తా నుండి ఇంటికి వెళు తుండగా శంకర్ పల్లి నుండి హైద్రాబాదు రోడ్డు గుండా అతి వేగంగా వెళుతున్న అజయ్ (19) అనే యువకుడు సత్తయ్య ను బైక్ తో ఢీ కొట్టి పరారయ్యాడని తెలిపారు. విషయం తెలిసి వెంటనే భాదితుని బంధువులు సత్తయ్యను స్థానిక గాయిత్రి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారని, కాగా సత్తయ్య తలకు తీవ్రమైన గాయం జరికి తల లోపల రక్తస్రావం జరగడమే కాక కుడి భుజం విరిగిందన్నారు. కాగా అజయ్ స్థానిక ఆస్ట్రా డయాగ్నాస్టిక్ సెంటర్ లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడని తెలిపారు. ఈ మేరకు డ్రైవింగ్ లైసెన్సు కూడా లేని అజయ్ పై కేసు నమోదు చేశామని, త్వరలో బైక్ ను సీజ్ చేసి అజయ్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇదిలా ఉండగా రోజు చేపలు అమ్ముకుంటే తప్ప తమకు పూట గడవదని సత్తయ్య భార్య రేణుక ఆవేదన వ్యక్తం చేశారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీగల గిరిధర్ రెడ్డిని దిర్శనపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం శాలువాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో దిర్శనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పాండవుల లింగన్న,కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రాచకొండ అయోధ్య,పిల్లలమర్రి అశోక్,గంట రామకృష్ణ,వెంకన్న, యువజన నాయకులు హరికృష్ణ,సమ్మెట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యం : మేయర్ పారిజాత నరసింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన బడంగ్ పేట్ నగర పాలక సంస్థ యొక్క సాధారణ సమావేశంలో 25 అంశాలతో సుమారు 52 కోట్ల రూపాయలతో కూడిన కౌన్సిల్ అజెండా ను సభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ్యులందరు ఆమోదం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేలా రోడ్లు, మౌలిక సదుపాయాల కోసం నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, కార్పొరేషన్ యొక్క పరిశుభ్రత కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గతంలో కన్నా ఇప్పుడు పారిశుద్ధ్యం పట్ల మంచి ర్యాంకు వచ్చేలా ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ పి.సరస్వతి, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, డీఈఈ లు యాదయ్య, జ్యోతి రెడ్డి, నర్సింహ రాజు ఏఈఈ వినీల్ గౌడ్ మరియు మేనేజర్ నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పార్కు స్థలాలు కబ్జా

### ఎం సి ఆర్ కాలనీ పార్కు స్థలాలను,ప్రధాన రోడ్డు స్థలాన్ని కబ్జా చేస్తున్న మాజీ మంత్రి అనుచరులు

### బడంగ్పేట్ లోఉన్న ప్రభుత్వ స్థలాలను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలి ం రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి

### రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన – రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి





**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వాలు మారిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అనుచరుల ఆగడాలు సాగుతూనే ఉన్నాయని రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 డివిజన్ ఎం సి ఆర్ కాలనీలోని సర్వే నంబర్ 139 లో సుమారు 2000 గజాలకు పైగా పార్కు స్థలాలను కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకోవాలని,కాలనీకి ప్రవేశించే ప్రధాన రహదారి కూడలి వద్ద ప్లాట్ నెంబర్ 73,74 తూర్పు దశలో ఓ షాడో కార్పొరేటర్ కబ్జా చేసి నాలుగు షెటర్లను వ్యాపార సముదాయం కొరకు నిర్మించారు ఇట్టి స్థలాన్ని కూడా కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకోవాలని సోమవారం బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా ఎడిషన్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి పార్కు స్థలాలను పరిశీలించి ప్రభుత్వ స్థలాలు ఎవరైనా కబ్జాలకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న సబితా ఇంద్రారెడ్డి అనుచరుల ఆగడాలు కార్పొరేషన్ లో ఆగడం లేదని విచ్చలవిడిగా పార్కు స్థలాలను, రోడ్లను సైతం వదలట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే షాడో కార్పొరేటర్ పై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సతీష్ నంద,ప్రవీణ్ కుమార్ గౌడ్, పవన్ కుమార్, మల్లెల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం, మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోల సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ పార్టీ ఆధ్వర్యంలో మీర్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడలోని చల్ల లింగారెడ్డి ప్రభుత్వ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులకు పైలట్ ప్రాజెక్ట్ కింద చేసిన అభివృద్ధి పనులలో భాగంగా ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్స్ ను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన భోజన ఏర్పాట్లను పరిశీలించి నాణ్యతను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఏమైనా అసౌకర్యాలు ఉన్నాయని అడగగా దానికి బదులుగా విద్యార్థులు ఇక్కడ అన్ని వసతులు చాల బాగున్నాయని ఉపాధ్యాయులు డిజిటల్ పాఠాలు కూడా బోధిస్తున్నారని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భనలో మీర్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, పార్టీ కార్పొరేటర్లు సిద్ధాల లావణ్య బీరప్ప, బొక్క రాజేందర్ రెడ్డి, సిద్ధాల పద్మ అంజయ్య, ధనలక్ష్మి రాజ్ కుమార్, కో–ఆప్షన్ సభ్యులు యం.ఏ రజాక్, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గోపి యాదవ్, బలరామ్, మీర్ పేట్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజ్, జిల్లా నాయకులు షేర్ రమన్ పాల్గొన్నారు.



## ఘనంగా శరత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నిజాంపేట్, క్రైమ్ మిర్రర్:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ యువ నాయకుడు తుమ్మేటి శరత్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ 2వ డివిజన్ మహిళ అధ్యక్షురాలు పద్మ గౌడ్, డివిజన్ సీనియర్ నాయకుడు బొట్ల తిరుపతి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు దార్కోల్ శ్రీనివాసరావు, సందీప్, శ్రీ సాయి గౌడ్, వేముల శ్రీనివాస్, సాయి సుబ్బారావు, విజయ భాస్కర్ రెడ్డి, మెరుగు రమేష్, రాంపుల్లారెడ్డి, జితేందర్ రెడ్డి, దార్కోల్ బాలకృష్ణ, గోవిందరావు, శ్రీనివాసరావు, రాఘవేంద్ర రెసిడెన్సి అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్కు స్థలాలు కాపాడాలంటూ అడిషనల్ కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన : రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వాలు మారిన సబితా ఇంద్రారెడ్డి అనుచరుల ఆగడాలు సాగుతూనే ఉన్నాయని, బడంగ్పేట్ కార్పొరేషన్ లోని ఎంసిఆర్ కాలనీ పార్కు స్థలాలను మరియు ప్రధాన రోడ్డు స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పార్కు స్థలాలను కాపాడాలంటూ రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫిర్యాదు చేసిన బీజేవైఎం అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 డివిజన్ ఎంసిఆర్ కాలనీలోని సర్వే నంబర్ 139లో సుమారు 2000 గజాలకు పైగా పార్కు స్థలాలను కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకోవాలని, కాలనీకి ప్రవేశించే ప్రధాన రహదారి కూడలి వద్ద ప్లాట్ నెంబర్ 73,74 తూర్పు దశలో షాడో కార్పొరేటర్ కబ్జా చేసి నాలుగు షెటర్లను వ్యాపార సముదాయం కొరకు నిర్మించారని ఇట్టి స్థలాన్ని కూడా కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకోవాలని రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. అందుకుగాను అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలుపుతూ ప్రభుత్వాలు మారుతున్న సబితా ఇంద్రారెడ్డి అనుచరుల ఆగడాలు కార్పొరేషన్లో ఆగడం లేదని విచ్చలవిడిగా పార్కు స్థలాలను, రోడ్లను సైతం వదలట్లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే షాడో కార్పొరేటర్ పై చర్యలు తీసుకోవాలని రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సతీష్ నంద, ప్రవీణ్ కుమార్ గౌడ్, పవన్ కుమార్, మల్లెల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




## తుక్కుగూడ మున్సిపాలిటీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

### మద్యం మత్తులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్ రవికుమార్

### విధి నిర్వాహనలో ఉండి వైన్స్ లో మద్యం సేవిస్తూన్న రవి కుమార్

### మద్యం సేవించి విధులు నిర్వహిస్తున్న రవికుమార్ పై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

### నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపుకాస్తుంది..





**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్ ):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్ రవికుమార్ విధుల్లో ఉంది మద్యం సేవిస్తూ కెమెరాకి చిక్కాడు. వివరాల్లోకి వెళితే నవంబర్ 30వ.తేదీ శనివారం ఐ టి శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మహేశ్వరం నియిజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి వచ్చే సమయంలో మంత్రి రాక కొంచం ఆలస్యం కావడంతో ఇదేమంచి సమయమని మధ్యాన్నం ఒంటిగంట సమయంలో మద్యం దాహం వేయడంతో వెంటనే తుక్కుగూడలో ఉన్న ఓ వైన్స్ లోకి వెళ్లి చల్లటి బీరు తీసుకోని సేవిస్తూ దాహం తీర్చుకున్నాడు. విధులను పక్కన పెట్టి మద్యం మత్తులో తులుతూ మళ్ళీ ప్రాథమిక ఆరోగ్యాకేద్రం నుండి ఓ ఆశావర్కర్ ని తన వాహనం పై ఎక్కించుకొని విధుల్లో భాగంగా మరో ఆరోగ్య కేంద్రానికి బయలుదేరారు.ఇలా ప్రజల ప్రాణాలు కాపాడే ఆరోగ్య పరమైన శాఖలో పనిచేస్తున్న వారిపై ఉన్నధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విండీస్‌తో వన్డే సిరీస్‌కు బంగ్లా జట్టు ప్రకటన.. కెప్టెన్‌గా మెహిది హసన్


వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం బంగ్లాదేశ్ జట్టును ఇవాళ (డిసెంబర్ 2) ప్రకటించారు. రెగ్యులర్ కెప్టెన్ నజ్ముల్ హసన్ షాంటో గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో ఈ సిరీస్‌కు బంగ్లా కెప్టెన్‌గా మెహిది హసన్ మిరాజ్ వ్యవహరించనున్నాడు. ఈ సిరీస్‌కు ముందు బంగ్లాదేశ్ జట్టును గాయాల సమస్య వేధిస్తుంది.సీనియర్ ఆటగాళ్లు ముష్ఫికర్ రహీం, తౌహిద్ హ్రిదోయ్ గాయాల కారణంగా ఈ సిరీస్‌కు దూరమయ్యారు. ఈ సిరీస్‌కు ముస్తాఫిజుర్ రహ్మాన్, జకీర్ హసన్‌ను ఎంపిక చేయలేదు. ముస్తాఫిజుర్ తన భార్య మొదటి బిడ్డకు జన్మనివ్వనుండటంతో స్వదేశానికి వెళ్లనున్నాడు.ఫామ్ లేమి కారణంగా జకీర్ హసన్‌ను ఈ సిరీస్‌కు ఎంపిక చేయలేదు. ఈ జట్టులో వికెట్‌కీపర్ బ్యాటర్ లిటన్ దాస్, పర్వేజ్ హొసేన్ ఎమోన్, అఫీఫ్ హొసేన్ ధృబో, హసన్ మహమూద్, తంజిమ్ హసన్ సకీబ్ చోటు దక్కించుకున్నారు. సీనియర్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ కూడా ఈ సిరీస్‌కు దూరంగా ఉన్నాడు. విండీస్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ డిసెంబర్ 8, 10, 12 తేదీల్లో సెయింట్స్ కిట్స్ వేదికగా జరుగనుంది.



# పాకిస్తాన్ తలవంచినట్లే!

## ‘హైబ్రిడ్’ మోడల్‌కు దాదాపు అంగీకారం

## త్వరలో ఐసీసీ అధికారిక ప్రకటన



దుబాయ్: చాంపియన్స్ ట్రోఫీ%-%2025 నిర్వహణకు సంబంధించి ఇప్పటి వరకు గట్టిగా పట్టుదల కనబర్చిన పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తప్పనిసరి పరిస్థితుల్లో మెత్తపడింది. ‘హైబ్రిడ్’ మోడల్‌కు అంగీకరించేది లేదని, మ్యాచ్‌లన్నీ పాకిస్తాన్‌లోనే నిర్వహిస్తామని చెబుతూ వచ్చిన పీసీబీ అధ్యక్షుడు మొహసిన్ నఖ్వీ ఆ ఆశలు వదిలేసుకున్నారు. శనివారం ఐసీసీ సమావేశం ముగిసిన తర్వాత ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ‘మేం ఏం చేసినా క్రికెట్ మేలు కోసమే’ అంటూ ఐసీసీ షరతులకు తలవంచారు. ఐసీసీ నుంచి దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాకపోయినా... నఖ్వీ మాటలను బట్టి చేస్తూ ‘హైబ్రిడ్’ మోడల్ ఖాయమైనట్లు కనిపిస్తోంది. ఐసీసీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి ఇరు దేశాల ప్రభుత్వాల అనుమతి తప్పనిసరి. కాబట్టి అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ఐసీసీ త్వరలోనే సమగ్ర ప్రకటన జారీ చేసే అవకాశం ఉంది. భారత్, పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రతా సమస్యల కారణంగా పాకిస్తాన్‌కు తాము వెళ్లమని బీసీసీఐ గతంలోనే ప్రకటించింది. దాంతో ఐసీసీ ప్రత్యామ్నాయం కోసం చూడాల్సి వచ్చింది.‘హైబ్రిడ్’ మోడల్ ప్రకారం భారత్ ఆడే మ్యాచ్‌లు మినహా ఇతర మ్యాచ్‌లన్నీ పాకిస్తాన్‌లోనే జరుగుతాయి. భారత్ మాత్రం మరో వేదికలో ఆడుతుంది. ప్రస్తుతానికి అది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అయ్యే అవకాశం ఉంది. అయితే చివరి ప్రయత్నంగా పీసీబీ కొన్ని డిమాండ్లు చేసినట్లు సమాచారం. ఐసీసీ టోర్నీల విషయంలో తాము ‘సమానత్వం’ కోరుకుంటున్నట్లు నఖ్వీ వెల్లడించారు. దీని ప్రకారం మున్ముందు భారత్‌లో జరిగే ఐసీసీ టోర్నీలకు కూడా ‘హైబ్రిడ్’ మోడల్ అమలు చేయాలని పీసీబీ కోరింది. అంటే తాము కూడా ఇకపై భారత్‌కు వెళ్లి మ్యాచ్‌లు ఆడమని...తమ కోసం ప్రత్యామ్నాయ వేదికను చూడాలని పీసీబీ డిమాండ్ చేసింది. 2026లో టి20 వరల్డ్ కప్, 2029లో చాంపియన్స్ ట్రోఫీ, 2031లో వన్డే వరల్డ్ కప్‌లతో పాటు ఆసియా కప్‌కు కూడా భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. మరో వైపు ఐసీసీ నుంచే తమకు లభించే ఆదాయాన్ని కూడా కొంత శాతం పెంచాలని, ‘హైబ్రిడ్’కు అంగీకరించినందుకు కొంత అదనపు మొత్తాన్ని ఇవ్వాలని కూడా పీసీబీ కోరినట్లు సమాచారం. చాంపియన్స్ ట్రోఫీ వచ్చే ఏడాది ఫిబ్రవరి %-% మార్చిలో జరగనుంది. పాక్‌లో వేదికలుగా లాహోర్, కరాచీ, రావల్పిండలను నిర్ణయించారు.



## స్వియాటెక్‌పై ఉదారత ఎందుకు?

### పోలాండ్ టెన్నిస్ స్టార్ నిషేధ కాలంపై మాజీ నంబర్‌వన్ హాలెప్ విస్మయం

**శిక్షలు అందరికి ఒకేలా ఉండవా?**

**టెన్నిస్ వర్గాలపై అసంతృప్తి**

బుడాపెస్ట్ (రొమేనియా): వింబుల్డన్, ఫ్రెంచ్ ఓపెన్ మాజీ చాంపియన్ సిమోనా హాలెప్ అంతర్జాతీయ టెన్నిస్ ఇంటిగ్రిటీ ఏజెన్సీ పక్షపాత వైఖరిపై మండిపడింది. గతంలో తాను డోపింగ్‌లో పట్టుబడితే నాలుగేళ్ల నిషేధం విధించిన టెన్నిస్ వర్గాలు ఇప్పుడు స్వియాటెక్ డోపీగా తేలితే ఒకే ఒక్క నెల సస్పెన్షన్‌తో సరిపెట్టడంపై ఆమె తీవ్రస్థాయిలో ఆక్షేపించింది. క్రీడాకారుల పట్ల ఇలాంటి పక్షపాత వైఖరి ఎంతమాత్రం తగదని బాహాటంగా తన ఆక్రోశాన్ని వెళ్లగక్కింది. ‘నేను ఎంతసేపు స్థిమితంగా కూర్చొని ఆలోచించినా ఈ వ్యత్యాసమెంటో అంతుచిక్కడం లేదు’ అని ఇన్‌స్టాగ్రామ్‌లో తన అసంతృప్తిని పోస్ట్ చేసింది. ‘ఎంత ఆలోచించినా... ఆశ్చర్యమే తప్ప అసలెందుకీ వివక్షో తెలియడం లేదు. ఒకే రకమైన శిక్షకు ఒకే రకమైన తీర్పు ఉండదా? ఎంతగా ప్రయత్నించినా కూడా ఇదేం లాజిక్కో అర్థమవడం లేదు. కనీసం అంతర్జాతీయ టెన్నిస్ ఇంటిగ్రిటీ ఏజెన్సీ (ఐటీఐఏ) వద్దనయినా సరైన సమాధానం దొరుకుతుందేమో చూడాలి. నా విషయంలో కఠినంగా వ్యవహరించిన టెన్నిస్ ఏజెన్సీ... స్వియాటెక్ విషయంలో ఎందుకంత ఉదాసీనంగా వ్యవహరించాలి. నేను నేరుగా నిషేధిత ఉత్ప్రేరకాలు తీసుకోలేదని ఎంత వాదించినా వినని ఐటీఐఏ స్వియాటెక్ చెబితే వినడమెంటో తెలియడం లేదు’ అని తనకు జరిగిన అన్యాయంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. 2018లో ఫ్రెంచ్ ఓపెన్, 2019లో వింబుల్డన్ నెగ్గిన హాలెప్... 2022 యూఎస్ ఓపెన్ సందర్భంగా నిర్వహించిన పరీక్షల్లో నిషిద్ధ ఉత్ప్రేరకం ‘రొక్సాడ్యుస్టట్’ తీసుకున్నట్లు తేలడంతో ఏకంగా నాలుగేళ్ల నిషేధం విధించారు. తర్వాత ఆమె న్యాయపోరాటం చేయడంతో కోర్ట్ ఆఫ్ అర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ శిక్షను 9 నెలలకు తగ్గించింది. అయితే ఆమె ఏడాదిన్నర పాటు ఆటకు దూరమైంది. కానీ తాజాగా స్వియాటెక్‌కు కేవలం 30 రోజుల శిక్ష విధించడాన్ని తప్పుబట్టింది. ‘నేనెప్పుడు మంచినే కోరుకుంటా. టెన్నిస్‌లోనూ నీతి న్యాయం సమానంగా ఉండాలని ఆశిస్తా. కానీ ఇంతటి అసమానతలు చూసి తట్టుకోవడం నా వల్ల కావట్లేదు’ అని ఐటీఐఏ తీరును దుయ్యబట్టింది. ఇటీవల ఐటీఐఏ వ్యవహారం తరచూ విమర్శలపాలవుతోంది.

## హైదరాబాద్ పరాజయం

### ఏకైక గోల్‌తో నెగ్గిన ముంబై సిటీ ఫుట్‌బాల్ క్లబ్

ముంబై: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్‌ఎల్) హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. లీగ్‌లో భాగంగా శనివారం జరిగిన పోరులో హైదరాబాద్ జట్టు 0-1 గోల్ తేడాతో ముంబై సిటీ ఫుట్‌బాల్ క్లబ్ చేతిలో ఓటమి పాలైంది. ముంబై జట్టు తరఫున మెహతాబ్ సింగ్ (29వ నిమిషంలో) ఏకైక గోల్ చేశాడు. మ్యాచ్‌లో ముంబై జట్టు హైదరాబాద్ గోల్ పోస్ట్‌పై 4 షాట్లు బాదగా... అందులో ఒకటి లక్ష్యాన్ని చేరింది. హైదరాబాద్ మూడు ప్రయత్నాలు చేసినా ఖాతా తెరవలేకపోయింది. 55 శాతం బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న ముంబై చివరకు విజేతగా నిలిచింది. తాజా సీజన్‌లో 9 మ్యాచ్‌లాడిన హైదరాబాద్ జట్టు 2 విజయాలు,



ఒక ‘డ్రా’, 6 పరాజయాలతో 7 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో 11వ స్థానంలో ఉండగా... ముంబై జట్టు 9 మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 4 ‘డ్రా’లు, 2 పరాజయాలతో 13 పాయింట్లు సాధించి పట్టికలో ఆరో స్థానంలో కొనసాగుతోంది.


GHMC

hmda Growing Global

TS-bPASS

MAKAM GANGADHAR NETHA

President (GHMC)

Telangana Building Planners Association

E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES

ARCHITECTS • ENGINEERS • SURVEYORS

We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును

డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,

నక్ష ప్లానింగ్ చేయబడును,

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing

భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,

Opp: GHMC Circle Office,

Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595

## డ్యూటీకి వెళ్తూ.. అనంతలోకాలకు..

### రోడ్డు ప్రమాదంలో ఐపీఎస్ అధికారి మృతి



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** శిక్షణ పూర్తి చేసుకొని డ్యూటీలో చేరేందుకు వెళ్తున్న ఓ ఐపీఎస్ ఆఫీసర్‌ని మృత్యువు వెంటాడింది. రోడ్డు ప్రమాదంలో సదరు ఆఫీసర్ ప్రాణాలు కోల్పోయాడు. విధుల్లో చేరాల్సిన అతను విగతజీవిగా మార్చురీలో చేరాడు. ఈ ఘటన కర్ణాటక రాష్ట్రంలో చోటు చేసుకుంది. మధ్యప్రదేశ్‌కు చెందిన హర్ష వర్ధన్ (26) సివిల్స్‌లో మంచి ర్యాంక్ సాధించి ఐపీఎస్ ఎంచుకున్నారు. కర్ణాటక కేడర్‌లో ఐపీఎస్‌కు ఎన్నికైన అతను.. మైసూరులోని కర్ణాటక పోలీస్ అకాడమీలో తన నాలుగు వారాల శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో హసన్ జిల్లాలో ప్రొబేషనరీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా అతనికి తొలి పోస్టింగ్ వచ్చింది. సోమవారం డ్యూటీలో రిపోర్ట్ చేయాల్సి ఉంది. దీంతో అతను ఆదివారం రాత్రి అక్కడికి పయనమయ్యారు. ఇంతలో మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో వెంటాడింది. సోమవారం తెల్లవారుజామున ఆయన ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. కారు టైరు ఒక్కసారిగా పేలింది. అనంతరం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఇంటిని, ఆపక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో హర్ష వర్ధన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే, ప్రమాద తీవ్రత కారణంగా అతను చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.



## ఇండియా కూటమి ఎంపీల కీలక సమావేశం

### తృణమూల్ డుమ్మా

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** పార్లమెంట్ శీతాకాల సమావేశాలను అదానీ అంశం, యూపీలోని సంభల్ హింసాకాండ ఘటనలు కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై చర్చకు విపక్షాలు పట్టుపడుతుండటంతో ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం విపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన ఎంపీలు సమావేశమయ్యారు. అయితే, ఈ కీ మీటింగ్‌ను కూటమిలో భాగంగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ దాటవేసింది. సోమవారం పార్లమెంట్ సమావేశాలు వాయిదా పడిన అనంతరం.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో ఎంపీలంతా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఉభయసభల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎదుర్కొనే వ్యూహంపై తీవ్రంగా చర్చలు జరిపినట్లు తెలిసింది. అయితే, ఈ కీ మీటింగ్‌కు తృణమూల్ హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, నిధుల కొరత, మణిపూర్ అంశం సహా ఆరు కీలక అంశాలను మాత్రమే పార్లమెంట్‌లో లేవనెత్తాలనుకుంటున్నట్లు ఆ పార్టీ (తృణమూల్) వర్గాలు తెలిపాయి. కానీ కాంగ్రెస్ మాత్రం అదానీ వ్యవహారంపై మాత్రమే ఒత్తిడి చేయాలనుకుంటోందని.. దీంతో నేడు ఇండియా కూటమి ఫ్లోర్ లీడర్ల సమావేశానికి హాజరుకావడం లేదని ఆ పార్టీ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. తమ ప్రధాన అంశాలు ఎజెండాలో లేనప్పుడు సమావేశానికి హాజరు కాబోమని తృణమూల్ నేతలు స్పష్టంగా తెలి పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి.

## అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి కర్ణాటక సీఎం శంకుస్థాపన

**బెంగళూరు,(క్రైమ్ మిర్రర్):** కర్ణాటక రాష్ట్రంలోని తుమకూరు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించాలన్న దీర్ఘకాలిక డిమాండ్ ఎట్టకేలకు నెరవేరింది. ఈ మేరకు 'కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియాస్ డెవలప్‌మెంట్ బోర్డు' నుంచి కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోషియేషన్‌కు భూకేటాయింపు జరిగింది. స్టేడియం నిర్మాణానికి మొత్తం 41 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సోమవారం ఉదయం తుమకూరులో క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. మొత్తం 41 ఎకరాల్లో నిర్మించనున్న ఈ స్టేడియాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు మొత్తం రూ.150 కోట్లు వ్యయం కానున్నట్లు అంచనా వేశారు. స్టేడియం పూర్తయితే ఇక్కడ అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

## ఆప్‌లో చేరిన ప్రముఖ ఎడ్యుకేటర్ అవధ్ ఓఝూ



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ప్రముఖ ఎడ్యుకేటర్ అవధ్ ఓఝూ ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్, సీనియర్ నాయకుడు మనీష్ సిసోడియా సమక్షంలో ఓఝూ ఆప్ తీర్థం పుచ్చుకున్నారు. అర్వింద్ కేజ్రీవాల్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఓఝూ మీడియాతో మాట్లాడుతూ.. విద్య అనేది కుటుంబానికి, సమాజానికి, దేశానికి ఆత్మ లాంటి మాధ్యమమని అన్నారు. రాజకీయాల్లో చేరి విద్యాభివృద్ధికి కృషి చేసేందుకు తనకు అవకాశం కల్పించిన అర్వింద్ కేజ్రీవాల్‌కు, మనీష్ సిసోడియాకు అవధ్ ఓఝూ కృతజ్ఞతలు తెలిపారు. 'ఇవాళ నేను రాజకీయాల్లో అడుగుపెడుతున్న సందర్భంగా మీతో ఒక విషయం స్పష్టం చేయదల్చుకున్నాను. నేను రాజకీయాలు, ఎడ్యుకేషన్‌లో ఏదో ఒకటి మాత్రమే ఎంచుకోవాల్సి వస్తే కచ్చితంగా ఎడ్యుకేషన్‌నే ఎంచుకుంటాను' అని ఓఝూ చెప్పారు. రాజకీయాల్లో చేరడం ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేయాలని తాను ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నానని ఓఝూ తెలిపారు. ఓఝూ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసే అభ్యర్థులకు శిక్షణ ఇస్తుంటారు. ఆయన దగ్గర శిక్షణ తీసుకున్న ఎంతో మంది ఉద్యోగార్థులు పెద్దపెద్ద ఉద్యోగాల్లో ఉన్నారు.

# అమరావతిలో కీలకమైన ఆస్పత్రి, కాలేజీ ఏర్పాటుకు ముందడుగు

### స్థలాన్ని పరిశీలించిన అధికారులు




**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కీలకమైన ఆస్పత్రి, మెడికల్ కాలేజీకి ముందడుగు పడింది. ఏపీ మంత్రివర్గ ఉపసంఘం ఇటీవల అమరావతిలో ఈఎస్ఐ ఆసుపత్రి, మెడికల్ కళాశాల ఏర్పాటుకు 20 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఆమోదం తెలిపింది. ఈ మేరకు నెక్కల్లు సమీపంలో సర్వే నంబరు 20లో ఈ–8 రహదారి పక్కన ఉన్న స్థలాన్ని ఈఎస్ఐ, సీఆర్డీఏ అధికారులు పరిశీలించారు. నేషనల్ హైవేకు అనుసంధానం, రాబోయే రోజుల్లో అభివృద్ధి చేసే విధానం, దగ్గరలో స్థలాలు కేటాయించిన సంస్థల వివరాలను సీఆర్డీఏ అధికారులు ఈఎస్ఐ అధికారులకు వివరించారు. ఈఎస్ఐ ఆస్పత్రికి స్థలం కేటాయించిన ప్రాంతానికి సమీపంలోనే అమరావతి రైల్వే స్టేషన్ నిర్మాణం జరుగుతుందని సీఆర్డీఏ అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం రాజధాని సెంట్రల్ పాయింట్‌గా ఉంటుందన్నారు. అమరావతిలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి, వైద్య, నర్సింగ్, ఫార్మసీ కళాశాలలు నిర్మించాల్సి ఉన్నందున.. భవిష్యత్ అవసరాల కోసం మరో 20 ఎకరాలు కేటాయిస్తే బాగుంటుందనే అంశంపైనా చర్చించారు. ఈ స్థలాన్ని పరిశీలించిన వారిలో ఈ బీమా, వైద్య సేవల డైరెక్టర్ వీ ఆంజనేయ, ఈఎస్ఐసీ కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, జాయింట్ డైరెక్టర్ జి.జగదీప్ గాంధీ, తహసీల్దారు రవిబాబు, సీఐఎస్ ప్లానింగ్ అధికారి రవితేజలు ఉన్నారు. ఈఎస్ఐకి నాన్ పొల్యూషన్ ఇండస్ట్రియల్ జోన్ పక్కన (బిజినెస్ పార్క్) 20 ఎకరాలను సీఆర్డీఏ కేటాయించింది. కృష్ణాయపాలెం నుంచి నెక్కల్లు వరకు రహదారి పక్కన ఈ ప్రాంతం ఉంది. త్వరలోనే ఆస్పత్రికి నిర్మాణానికి సంబంధించి పనులు ప్రారంభించే అవకాశం ఉంది. కేంద్రం అమరావతిలో 500 పడకల ఈఎస్ఐ సెకండరీ కేర్ ఆసుపత్రితోపాటుగా 150 పడకల సూపర్ స్పెషాలిటీ పడకలతో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఓకే చెప్పింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన ఈఎస్ఐ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి.. విభజన తర్వాత తెలంగాణకు వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ఏపీలో ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడంతో కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.. ఈ మేరకు అమరావతిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అమరావతిలో ఏర్పాటు చేయబోయే ఈ ఆస్పత్రి నిర్మాణం, నిర్వహణను ఈఎస్ఐ కార్పొరేషన్‌కే అప్పగిస్తే.. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వ్యయం చేయాల్సిన పని ఉండదు. ఒకవేళ రాష్ట్రమే నిర్వహించాలనుకుంటే ఒప్పందం వ్యయంలో 1/8 వంతు భరించాల్సి ఉంటుంది. రాబోయే రోజుల్లో అమరావతికి కనెక్టివిటీ పెరగనుంది. నేషనల్ హైవేలు, రైలు మార్గాలు కూడా అందుబాటులోకి రాబోతున్నాయి. భవిష్యత్తులో ఐటీ కంపెనీలు, విద్యా సంస్థలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు కూడా వస్తాయి అంటున్నారు. ఆయా సంస్థల్లో ఉపాధి పొందే చిరుద్యోగులు ఈఎస్ఐ పరిధిలోకి వస్తారు.. ఇలా పలు అంశాలను పరిశీలించి రాష్ట్ర స్థాయి ఆసుపత్రిని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

## విశాఖపట్నంలో సరికొత్త దందా

### పార్శిల్ పేరుతో గంజాయి సరఫరా



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** విశాఖపట్నంలో మరో సరికొత్త దందా బయటపడింది. కొన్ని ముఠాలు పోలీసుల కళ్లుగప్పి గంజాయిని ఇతర రాష్ట్రాలకు తరలించేందుకు కొత్త మార్గాలను వెతుక్కుంటున్నారు. తాజాగా నగరంలో డ్రైఫ్రూట్స్ మాటున సాగుతున్న గంజాయి అక్రమ రవాణాకు బ్రేకులు వేశారు. ప్రముఖ కొరియర్ సంస్థ ద్వారా గంజాయి రవాణా చేస్తున్న ముఠా గుట్టును విశాఖపట్నం రైల్వే పోలీసులు బయటపెట్టారు. విశాఖ నుంచి ఢిల్లీకి 16 కిలోల గంజాయిని రవాణా చేస్తుండగా వికాశ్‌కుమార్ అనే వ్యక్తి రైల్వే పోలీసులు పట్టుకున్నారు. అతడ్ని ప్రశ్నించగా కీలక విషయాలు తెలిశాయి. వికాశ్ కుమార్ కుమార్ అతి తెలివితో గంజాయిని ఎవరికీ అనుమానం రాకుండా ప్యాక్ చేసి, ఆన్‌లైన్‌లో హోం సర్వీస్ పికప్ బుక్ చేస్తున్నాడు. కొరియర్ సంస్థలు ఒకవేళ ప్యాకింగ్‌లో ఏముందని అడిగితే.. డ్రైఫ్రూట్స్ అని చెబుతుండటంతో నిజమేనని నమ్మి వారు బుక్ చేస్తున్నారు. కొద్దిరోజులుగా గుట్టుగా ఈ వ్యవహారం నడుస్తోంది. విశాఖపట్నం నుంచి పలు ప్రాంతాలకు గంజాయి రవాణా చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ గంజాయి అక్రమ రవాణా వెనుక ముఠా ఉన్నట్లు తెలుసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. వికాశ్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అలాగే రైల్వేస్టేషన్‌లో చేపట్టిన తనిఖీల్లో మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేరళకు చెందిన మహ్మద్ నాదిర్‌షా దగ్గర 8 కిలోలు, బిహార్‌కు చెందిన నితీష్‌కుమార్ దగ్గర 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కొంతకాలంగా గంజాయిని రైళ్లలో తరలిస్తున్నారు. వీరు సాధారణ ప్రయాణికుల్లో లగేజి బ్యాగులతో యాత్రలకు కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్నట్లు నమ్మిస్తున్నారు. విశాఖపట్నం నుంచి ఇతర రాష్ట్రాలకు గంజాయి తరలించేందుకు ముఠాలు రైలు మార్గాన్ని ఎంచుకోవటానికి చాలా కారణాల ఉన్నాయి. తక్కువ ఖర్చుతో పాటుగా ఎక్కువ మందిలో నిందితులను పోలీసులు గుర్తించడం కష్టంగా ఉంటుంది. రైలు మార్గంలో అయితే తప్పించుకోవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఈ ముఠాలు రైలు ఎక్కిన తర్వాత కూడా చాలా తెలివిగా వ్యవహరిస్తాయి. ఆ బ్యాగులను వారున్న చోట కాకుండా తలుపు పక్కన, మరుగుదొడ్లు, సీట్ల కింద ఉంచుతారు, ఇంకొందరు ఒక బోగీలో ఉంచి మరో బోగీలో ప్రయాణిస్తారు. ఎప్పటికప్పుడు ఈ బ్యాగుల్ని గమనిస్తూనే ఉంటారు. పోలీసులు కూడా రైల్వే స్టేషన్‌లలో తనిఖీలను ముమ్మరం చేశారు.

## జైలు నుంచి విడుదలైన మరుసటి రోజే మంత్రి పదవా?!

### మంత్రి హోదాలో ఉంటే సాక్షుల్లో ఆందోళన నెలకొనదా?

### సెంథిల్ బాలాజీ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆగ్రహం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** క్యాష్ ఫర్ జాబ్ స్కాంలో బెయిల్ పొందిన తమిళనాడు నేత సెంథిల్ బాలాజీకి... జైలు నుంచి విడుదలైన మరుసటి రోజే మంత్రి పదవి లభించడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. మేం బెయిల్ ఇచ్చాం... తర్వాత రోజే మీరు మంత్రి అయ్యారు... ఏం జరుగుతోంది? అంటూ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం విస్మయం వెలిబుచ్చింది. సెంథిల్ బాలాజీ బెయిల్ తీర్పును రీకాల్ చేయాలంటూ దాఖలైన పిటిషన్ ను జస్టిస్ ఓకా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసీ ధర్మాసనం విచారించింది. మేం ఇలా బెయిల్ ఇచ్చామో లేదో, అలా మీరు మంత్రి అయిపోయారు... ఇప్పుడీ కేసులో సాక్షుల పరిస్థితి ఏంటి? మీరు మంత్రి హోదాలో అధికార పీఠంపై ఉన్నందున సాక్షుల్లో ఆందోళన నెలకొనదా? అని సుప్రీం ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే సెంథిల్ బాలాజీ బెయిల్ పై పునరాలోచన లేదని, అతడి బెయిల్ రద్దు చేయబోమని స్పష్టం చేసింది. కానీ, సాక్షులు ఆందోళనకు గురవుతారన్న అంశాన్ని మాత్రం పరిగణనలోకి తీసుకుంటామని, ఆ అంశం వరకు విచారణ జరుపుతామని తెలిపింది. ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ డబ్బు వసూలు చేసిన కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీని ఈడీ 2023 జూన్ 14న అరెస్ట్ చేసింది. సెంథిల్ బాలాజీ 2011–15లో అన్నాడీఎంకే ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు ఈ స్కాం జరిగింది. సెంథిల్ బాలాజీ 2018లో అన్నాడీఎంకేను వీడి డీఎంకే పార్టీలో చేరారు. స్టాలిన్ ప్రభుత్వంలో మంత్రి పదవిని చేపట్టారు. అయితే, క్యాష్ ఫర్ జాబ్ స్కాంలో ఆయన జైలుకు వెళ్లడంతో మంత్రి పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.



## వైఎస్ జగన్ ఆస్తులపై సీబీఐ, ఈడీలను ఆదేశించిన సుప్రీంకోర్టు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** వైఎస్ జగన్ ఆస్తుల కేసులపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జగన్ ఆస్తులు కేసులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని సీబీఐ, ఈడీలను ఆదేశించింది. ఈ కేసులకు సంబంధించిన పూర్తి వివరాలు రెండు వారాల్లోగా అందించాలని.. కింది కోర్టులో ఉన్న డిశ్చార్జ్ పిటిషన్ల వివరాలు ఇవ్వాలని ధర్మాసనం పేర్కొంది. వీటితో పాటుగా తెలంగాణ హైకోర్టులో ఉన్న పెండింగ్ అప్లికేషన్ల వివరాలు అందించాలని సుప్రీం కోర్టు పేర్కొంది. అలాగే సీబీఐ, ఈడీ కేసుల వివరాలు విడివిడిగా చార్ట్ రూపంలో అందించాలని.. ఈ మేరకు అన్ని వివరాలతో అఫిడవిట్లు రెండు వారాల్లో దాఖలు చేయాలని ఆదేశించింది. వైఎస్ జగన్ ఆస్తుల కేసులపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ ఆలస్యం అవుతోందని.. కేసు విచారణ మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని గతంలో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. సోమవారం ఈ పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం విచారణ చేయగా.. రోజువారీ పద్ధతిలో విచారణకు ఇప్పటికే ఆదేశాలున్నాయని ఇరుపక్షాల లాయర్లు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు ఆదేశించినట్లు కోర్టుకు తెలిపారు.

## సుప్రీంకోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. కోర్టు నంబర్ 11, 12 మధ్య ఉన్న వెయిటింగ్ ఏరియాలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అనంతరం దట్టమైన పొగ వ్యాపించింది. వెంటనే అప్రమత్తమైన కోర్టు భద్రతా సిబ్బంది.. అగ్నిమాపక శాఖ అధికారుల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనతో 11వ నంబర్ గదిలో జరగాల్సిన బెంచ్ విచారణలను తాత్కాలికంగా రద్దు చేశారు.



# బిజీగా మారిన త్రిష

## సినీమాల మీద సినీమాలు

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం త్రిష. ఈ భామ ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తోంది. త్రిష ఖాతాలో అజిత్ కుమార్ నటిస్తోన్న విదాముయార్చి, చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర సినిమాలున్నాయి. దీంతోపాటు మాలీవుడ్ యాక్టర్ టొవినో థామస్ నటిస్తోన్న ప్రాజెక్ట్ కూడా ఉంది. కాగా 2025 జనవరిలో త్రిష అభిమానులు, ఫాలోవర్లకు డబుల్ ట్రీట్ ఇవ్వబోతుందన్న వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. విదాముయార్చి 2025 పొంగళ్ కానుకగా రాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు టొవినో థామస్ సినిమా కూడా జనవరిలోనే రాబోతుంది. టొవినో థామస్‌తో చేస్తున్న ఐడెంటిటీ మలయాళంలో త్రిష రెండో ప్రాజెక్ట్. ఈ రెండు సినిమాల విడుదల తేదీలపై క్లారిటీ రావాల్సి ఉండగా.. తాజా వార్తల ప్రకారం ఒకేసారి త్రిష డబుల్ ట్రీట్ ఇవ్వబోతుండటం ఖాయమైనట్టే. ఈ లెక్కన త్రిష అభిమానులకు మాత్రం పండగే అని చెప్పాలి. మరోవైపు మోహన్ లాల్‌తో రామ్, అజిత్ కుమార్-అధిక్ రవిచంద్రన్ గుడ్ బ్యాడ్ అగ్లీ ప్రాజెక్ట్, మణిరత్నం-కమల్ హాసన్ థగ్ లైఫ్ సినిమాలు కూడా త్రిష లైన్‌లో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన విదాముయార్చి టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.



# అవును వచ్చే నెలలోనే నా పెళ్లి : కీర్తి సురేష్

గత కొంత కాలంగా జరుగుతున్న పెళ్లి ప్రచారంపై అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ తాజాగా స్పందించారు. ఆ వార్తలను నిజం చేస్తూ.. వచ్చే నెలలో తన బాయ్‌ఫ్రెండ్‌ను పెళ్లాడనున్నట్లు స్పష్టం చేశారు.కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కీర్తి సురేశ్ సందర్శించుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల కీర్తి సురేశ్ మాట్లాడారు. ఈ మేరకు పెళ్లి వార్తలపై స్పష్టతనిచ్చారు. గోవాలో తన పెళ్లి జరగనున్నట్లు ప్రకటించారు. అందుకే స్వామివారి దర్శనానికి వచ్చినట్లు వెల్లడించారు. మరోవైపు తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై కీర్తి సురేష్ బుధవారం అధికారిక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ప్రియుడు ఆంటోనీతో దీపావళి సందర్భంగా తీసుకున్న ఓ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. తమ స్నేహబంధం జీవితాంతం కొనసాగనుందని తెలిపింది. ఈ వార్త తెలుసుకున్న పలువురు సినీ సెలబ్రిటీలు కీర్తి సురేష్‌కు శుభాకాంక్షలు అందజేశారు. ఇక రిపోర్ట్స్ ప్రకారం.. డిసెంబర్ 11, 12 తేదీల్లో గ్రాండ్ వెడ్డింగ్ జరగనున్నట్లు తెలిసింది. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు సమాచారం.

# రెడీ ఫర్ యాక్షన్



## మోక్షజ్ఞ నయా లుక్...

టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ నందమూరి బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞను గ్రాండ్‌గా లాంచ్ చేస్తున్నాడని తెలిసిందే. అంటూ ఇప్పటికే మోక్షజ్ఞ జీన్స్ అండ్ బ్లాక్ హుడీ వేసుకొని సూపర్ చామింగ్ లుక్‌లో నడుచుకుంటూ వెళు న్న ప్రీ లుక్ షేర్ చేయగా.. మోక్షజ్ఞను ప్రశాంత్ వర్మ ఎలా చూపించబోతున్నాడో హింట్ ఇచ్చేస్తూ.. రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. చాలా రోజుల తర్వాత మరో క్రేజీ లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. థిక్ హెయిర్ గెటప్‌లో మ్యాచింగ్ మీసం, గడ్డంతో సూపర్ కూల్‌గా కనిపిస్తూ యాక్షన్‌కు రెడీ అంటూ చెప్పకనే చెబుతున్నాడు మోక్షజ్ఞ. ఈ స్టిల్ నెట్టింట హల్ చల్ చేస్తూ అభిమానులు, నందమూరి ఫాలోవర్లలో సూపర్ హైప్ క్రియేట్ చేస్తుంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో రాబోతున్న ఈ సినిమాలో..డైరెక్టర్ ఇంతకీ మోక్షజ్ఞ కోసం ఎలాంటి సీన్లు రెడీ చేశాడు.. సిల్వర్ స్క్రీన్‌పై ఈ అప్‌కమింగ్ యాక్టర్‌తో ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడోనంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు సినీ జనాలు. మైథలాజికల్ కాన్సెప్ట్‌తో సినిమా రాబోతుందని వార్తలు వస్తుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నట్టు సమాచారం. ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలపై మేకర్స్ త్వరలోనే క్లారిటీ ఇవ్వబోతున్నారట.

## పుష్ప-2 నుంచి పీలింగ్స్ సాంగ్ ప్రోమో రిలీజ్

టాలీవుడ్, పాన్ ఇండియాతో పాటు వరల్డ్ వైడ్‌గా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌లో అల్లు అర్జున్ మరోసారి టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో వరుస అప్‌డేట్‌లను ఇస్తుంది చిత్రబృందం. ఈ మూవీ నుంచి ఇప్పటికే ట్రైలర్‌తో పాటు మూడు పాటలను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మరో సాంగ్‌ను అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి పీలింగ్స్ అనే పాట ప్రోమోను పుష్ప టీమ్ తాజాగా విడుదల చేసింది. కొచ్చిలో జరిగిన మూవీ ఈవెంట్‌లో అల్లు అర్జున్ ఈ పాట గురించి అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ప్రోమోను వదిలారు. ఈ పాటలోని పల్లవి లిరిక్స్‌కు సంబంధించి అన్ని భాషల్లోనూ మలయాళంలోనే ఉండనున్నాయి.







# ఎలాంటి ఉల్లంఘన జరగలేదు : నయన తరుపున లాయర్

'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార , తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. నయన్ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్.. నయన్ దంపతులపై మద్రాసు హైకోర్టులో రెండు రోజుల క్రితం దావా వేశారు. దీనిపై నయన్ తరఫు లాయర్ తాజాగా స్పందించారు. డాక్యుమెంటరీలో ఎలాంటి కాపీరైట్ ఉల్లంఘనా జరగలేదని స్పష్టం చేశారు. డాక్యుమెంటరీలో వినియోగించిన విజువల్స్ సినిమాలోనివి కావని తెలిపారు. అవి బీటీఎస్‌కు సంబంధించినవని స్పష్టం చేశారు. అది వ్యక్తిగత లైబ్రరీలో భాగం అని తెలిపారు. కాబట్టి అది ఉల్లంఘన కిందకు రాదని ఓ ఆంగ్ల మీడియాతో అన్నారు. మరోవైపు ఈ కేసుకు సంబంధించి మద్రాసు హైకోర్టులో తదుపరి విచారణ డిసెంబర్ 2న (సోమవారం) జరగనుంది. కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు. ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నయనతారకు లీగల్ నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే ధనుష్‌ని లక్ష్యంగా చేసుకొని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. చట్టపరంగా తేల్చుకుంటానని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యవహారం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ధనుష్ కోర్టును ఆశ్రయించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.